

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం 09-08-2025 పేజీలు: 18

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


# ప్రజాభిప్రాయ సేకరణలో తిరగబడిన ప్రజలు

- వేదికపైకి కుర్చీలు విసిరి నిరసన
- అధికారులు గో బ్యాక్ అంటూ నినాదాలు
- తీవ్ర ఉద్రిక్తత - వెనుతిరిగిన అధికారులు
- పలువురు నాయకులు, కార్పొరేటర్ లను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు

2వ పేజీలో



## జగన్ పర్యటనపై భయం ఎందుకు?

- మాజీ మంత్రి కన్నబాబు



**విశాఖపట్నం, అక్టోబర్ 8:, మేజర్‌న్యూస్:** రాష్ట్ర రాజకీయ వాతావరణం మళ్లీ వేడెక్కుతోంది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా తన పాత్రను స్పష్టంగా పోషించడంలో ఎలాంటి వెనకడుగు వేయడంలేదన్నారు.

(తరువాయి 2వ పేజీలో)

## పూర్ణ మార్కెట్ లో రహదారులు ఆక్రమణ

- రహదారుల కబ్జాతో వినియోగదారుల ఇక్కట్లు
- యదేచ్ఛగా పశువుల సంచారం
- గతంలో పలువురు ప్రమాదానికి గురైన వైనం
- పట్టించుకోని జీవీఎంసీ యంత్రాంగం





**(విశాఖపట్నం, మేజర్ న్యూస్)**

పూర్ణ మార్కెట్లో రహదారులు కబ్జాకు గురయ్యాయి. అక్కడున్న వ్యాపారులు రహదారులను ఆక్రమించుకుని వ్యాపారాలు సాగిస్తున్నారు. దీంతో మార్కెట్ కి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాస్తవానికి పూర్ణ మార్కెట్లో సుమారు 1000 దుకాణాలు ఉన్నాయి. వాటిలో షట్టర్స్ తో కూడిన 400 దుకాణాలు ఉన్నాయి. ఆయా దుకాణాల్లో మాత్రమే సరుకులను ఉంచి వ్యాపారం చేసుకోవలసి ఉంది. కానీ వ్యాపారులు మాత్రం వారి దుకాణంతోపాటు మార్కెట్లోకి ప్రజలు రావడం కోసం ఏర్పాటుచేసిన రహదారుల ను కబ్జా చేశారు. దీంతో రహదారికి ఇరువైపులా ఉన్న దుకాణదారులు రహదారిని కబ్జా చేయడంతో మార్కెట్లోకి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ప్రదేశాలు అయితే ఇద్దరు మనుషులు ఎదురెదురుగా వచ్చిన తప్పుకోలేని పరిస్థితి కూడా ఉందంటే రహదారులను వ్యాపారులు ఏ స్థాయిలో కబ్జా చేశారో అర్థమవుతుంది. వాస్తవానికి పూర్ణ మార్కెట్ కి నగరంలోని వివిధ ప్రాంతాల ప్రజలు వస్తూ ఉంటారు. నిత్యవసర సరుకులతో పాటు తాజా కూరగాయల వంటివి మార్కెట్లోకి కొనుగోలు చేస్తుంటారు.

(తరువాయి 2వ పేజీలో)

## అధికారుల నిర్లక్ష్యంతో గోస్తనినది నీరు కలుషితం



- స్వచ్ఛత అవార్డ్ పొందిన నగరపాలెం తాటితూరు పంచాయతీనేడు నీటి కాలుష్యంతో అవస్తలు
- భీమునిపట్నం మండలం తగరపువలస వాసులకు త్రాగునీరు కలుషితం
- అంటురోగాలు ప్రభలే అవకాశాలు మెండుగా ఉన్నా చోద్యం చూస్తున్న అధికారులు

2వ పేజీలో

## ఎలా అడ్డుకుంటారో చూస్తామంటే... మక్కెలు విరగ్గొట్టి మూలన కూర్చోబెడతాం

- జగన్ టూర్ పై గంటా వార్నింగ్



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా 63 కిలో మీటర్ల పొడవున రోడ్డు మార్గాన టూర్ చేస్తాం, ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే ప్రభుత్వం ఊరుకోదని.. మక్కెలు విరగ్గొట్టి లోపల కూర్చోపెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు..

(తరువాయి 2వ పేజీలో)

## గంజాయి అక్రమ రవాణా కేసులో 10 ఏళ్ళ కఠిన కారాగారం శిక్ష

- నిందితుడు ప్రగడ గణేష్‌కు కారాగార శిక్షతో రూ. లక్ష జరిమానా
- అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

2 లో



# ఎలా అడ్డుకుంటారో చూస్తామంటే మక్కెలు విరగ్గొట్టి మూలన కూర్చోబెడతాం

(మొదటి పేజీ తరువాయి)

ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టానికి ఎవరూ అతీతులు కాదని, వ్యవస్థలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. దర్శి, సత్తెనపల్లి, నెల్లూరు, అనంతపురంలలో జగన్ పర్యటనలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. భద్రతా కారణాలరీత్యా నర్సీపట్నం పర్యటనకు హెలికాప్టర్ లో వెళ్లాలని పోలీస్ యంత్రాంగం సూచిస్తే దాన్ని రాజకీయం చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అనంతరపురం జిల్లా రాప్తాడు పర్యటనకు హెలికాప్టర్ లోనే వెళ్లిన జగన్ ఇప్పుడు ఎందుకు వద్దంటున్నారని నిలదీశారు. తమిళ్ హీరో విజయ్ పర్యటనలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 40 మంది మృతి చెందారని.. మరోపక్క అంతర్జాతీయ మహిళ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గురువారం ఉదయం విశాఖ వచ్చి సాయంత్రం 4.30 గంటలకు బెంగుళూరు ప్యాలెస్ కు వెళ్లిపోయే వీకెండ్ పొలిటీషియన్ గా జగన్ ను అభివర్ణించారు. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటికి తాళాలు వేసినట్టు.. చంద్రబాబు పరామర్శకు వెళ్తున్న పవన్ కల్యాణ్ ను అడ్డుకున్నట్టు.. తామూ చేయగలమని, అయితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించే రాజకీయ పార్టీ కావడం వల్ల ఎవరి హక్కులు హరించే ఉద్దేశం తమకు లేదన్నారు.

**కోటి సంతకాలు దేని కోసమో చెప్పాలి!**

అధికారంలో ఉన్న అయిదేళ్లలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తి చేయని జగన్మోహన్ రెడ్డి.. వాటిని పూర్తి చేయాలని ఇప్పుడు కోటి సంతకాలు సేకరించడం హాస్యాస్పదంగా ఉందని గంటా అన్నారు. 26 జిల్లాల్లో కోట్లాది రూపాయలతో వైసీపీ పార్టీ కార్యాలయాలు కట్టుకున్న జగన్ తాను పూర్తి చేయలేని నర్సీపట్నం మెడికల్ కాలేజీ సందర్శనకు వెళ్లడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మెడికల్ కాలేజీల విషయంలో ఏమాత్రం నిబద్ధత ఉన్నా.. రూ. 450 కోట్లతో రుషికొండ ప్యాలెస్ కట్టకుండా నర్సీపట్నం మెడికల్ కాలేజీ పూర్తి చేసి ఉండేవారని వ్యాఖ్యానించారు. వైసీపీ హయంలో నాణ్యమైన మద్యం అందించామని జగన్ చెప్పడం జోక్ ఆఫ్ ద ఇయర్ గా ఎద్దేవా చేశారు. తర్లువాడలో గూగుల్ డేటా సెంటర్ రాకూడదనే ఉద్దేశంతో చనిపోయిన రైతు పేరుతో కోర్టులో కేసు వేసి.. వైసీపీ నాయకులు ఆత్మరక్షణలో పడ్డారని చెప్పారు. అధికారంలో ఉండగా స్టీల్ ప్లాంట్ కార్మిక నాయకులకు అపాయింట్మెంట్ ఇవ్వని జగన్మోహన్ రెడ్డి ఏం ముఖం పెట్టుకుని స్టీల్ ప్లాంట్ కు వెళ్తారన్నారు. అభివృద్ధి, విజన్ లకు చంద్రబాబు.. అరాచకానికి, అవినీతికి జగన్మోహన్ రెడ్డి.. బ్రాండ్ అంబాసిడర్లుగా పేర్కొన్నారు.

**విశాఖ అభివృద్ధి అడ్డుకునేలా వైసీపీ తీర్మానం**

విశాఖ అభివృద్ధిని ఆపడానికి ఉత్తరాంధ్ర వైసీపీ నాయకులు ఇటీవల పెద్దిపాలెంలోని చెన్నా ఫంక్షన్ హాల్లో రహస్యంగా సమావేశం కావడం సిగ్గుచేటన్నారు. గూగుల్, బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ, అర్సెల్లాల్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ వంటి పరిశ్రమల భూ సేకరణ అడ్డుకోవాలని ఆ సమావేశంలో తీర్మానించారని ఆరోపించారు. వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమలను అడ్డుకుని ఏం సాధిస్తారని, ఉత్తరాంధ్రపై చూపించే ప్రేమ ఇదేనా అని నిలదీశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు లొడగల అప్పారావు, పిల్లా మంగమ్మ, చిక్కాల విజయ్ బాబు, గాడు అప్పలనాయుడు, జనసేన నాయకుడు శాఖారి శ్రీనివాస్ పాల్గొన్నారు.విశాఖపట్నం, మేజర్ న్యూస్ అక్టోబర్ 8: శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా 63 కిలో మీటర్ల పొడవున రోడ్డు మార్గాన టూర్ చేస్తాం, ఎవరు అడ్డుకుంటారో చూస్తామంటే ప్రభుత్వం ఊరుకోదని.. మక్కెలు విరగ్గొట్టి లోపల కూర్చోపెడతామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హెచ్చరించారు.. ఎంవీపీ కాలనీలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ చట్టానికి ఎవరూ అతీతులు కాదని, వ్యవస్థలకు భంగం కలిగించేలా వ్యవహరిస్తే చట్టం తన పని తాను చేసుకుపోతుందని చెప్పారు. దర్శి, సత్తెనపల్లి, నెల్లూరు, అనంతపురంలలో జగన్ పర్యటనలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ.. భద్రతా కారణాలరీత్యా నర్సీపట్నం పర్యటనకు హెలికాప్టర్ లో వెళ్లాలని పోలీస్ యంత్రాంగం సూచిస్తే దాన్ని రాజకీయం చేయాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. అనంతరపురం జిల్లా రాప్తాడు పర్యటనకు హెలికాప్టర్ లోనే వెళ్లిన జగన్ ఇప్పుడు ఎందుకు వద్దంటున్నారని నిలదీశారు. తమిళ్ హీరో విజయ్ పర్యటనలో చోటు చేసుకున్న తొక్కిసలాటలో 40 మంది మృతి చెందారని.. మరోపక్క అంతర్జాతీయ మహిళ క్రికెట్ మ్యాచ్ జరుగుతున్న నేపథ్యంలో అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. గురువారం ఉదయం విశాఖ వచ్చి సాయంత్రం 4.30 గంటలకు బెంగుళూరు ప్యాలెస్ కు వెళ్లిపోయే వీకెండ్ పొలిటీషియన్ గా జగన్ ను అభివర్ణించారు. వైసీపీ అధికారంలో ఉండగా చంద్రబాబు ఇంటికి తాళాలు వేసినట్టు.. చంద్రబాబు పరామర్శకు వెళ్తున్న పవన్ కల్యాణ్ ను అడ్డుకున్నట్టు.. తామూ చేయగలమని, అయితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించే రాజకీయ పార్టీ కావడం వల్ల ఎవరి హక్కులు హరించే ఉద్దేశం తమకు లేదన్నారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో 10 ఏళ్ళ కఠిన కారాగార శిక్ష

**అనకాపల్లి (చోడవరం), అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** గంజాయి అక్రమ రవాణా కేసులో పట్టు బడ్డ నిందితుడు ప్రగడ గణేష్ (38) కి కోర్టు పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. శిక్ష తో పాటు రూ. లక్ష పెనాల్టీ విధిస్తూ న్యాయ మూర్తి తీర్పు చెప్పారు. అనకాపల్లి జిల్లా వీ.మాడుగుల మండలం ముకుంద పురం గ్రామనికి చెందిన ప్రగడ సత్య నారాయణ కుమారుడు గణేష్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. లక్ష జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో ఇంకో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్ష విధిస్తూ, చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ బుధవారం తీర్పు వెలువరించారు.

**కేసు నేపథ్యం:** 2015 నవంబర్ 11న ఉదయం 10 గంటల సమయంలో, చోడవరం పోలీస్ స్టేషన్‌కు చెందిన అప్పటి ఎస్సై బి.రమణయ్య సిబ్బందితో కలిసి చోడవరం కొత్తూరు జంక్షన్ వద్ద పక్కా సమాచారం మేరకు వాహన తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో, వడ్డాది గ్రామం వైపు నుండి నిందితుడు ప్రగడ గణేష్ 2799 నంబరు గల కారులో 5 గోనె బస్తాలలో 100 కిలోల గంజాయి రవాణాతో పట్టుబడ్డాడు. పోలీసులు రావడాన్ని గమనించిన నిందితుడు పారిపోవడానికి ప్రయత్నించగా, వెంటపడి పట్టుకుని చోడవరం పోలీస్ స్టేషన్ క్రైమ్ నంబర్ 153/2015 కింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడు పాడేరు పరిసర ఏజెన్సీ ప్రాంతాల నుండి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, గోనె బస్తాలలో నింపి ఎక్కువ ధరకు అమ్ముకునేందుకు రవాణా చేస్తున్నట్టు తేలింది. పోలీస్ బృందం నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించింది. ఈ కేసులో అప్పటి ఎస్సై బి.రమణయ్య సమగ్ర దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు, వాదనల ఆధారంగా గౌరవ న్యాయస్థానం పైశిక్షను విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా గంజాయి కేసులో న్యాయస్థానం ఇచ్చిన తీర్పును పోలీసు శాఖకు విజయంగా అభివర్ణిస్తూ, ఈ కేసులో కృషి చేసిన అప్పటి దర్యాప్తు అధికారి ఎస్సై బి.రమణయ్య కి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావుకి, చోడవరం పోలీసులకు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## పూర్ణ మార్కెట్ లో రహదారులు ఆక్రమణ

(మొదటి పేజీ తరువాయి)

అత్యధికంగా మహిళలు వస్తుంటారు. అయితే వ్యాపారుల ఆక్రమణ కారణంగా రహదారి కుదించకపోవడంతో మహిళలు ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు మార్కెట్లో ఉన్నాయి. అయితే ఈ కబ్జాలను అరకట్టాల్సిన జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏమాత్రం దృష్టి సారించక పోవడంతో వ్యాపారులు ఇష్టానుసారం ఆక్రమణలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా జీవీఎంసీ అధికారులు స్పందించి రహదారి పై ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**మార్కెట్లో పశువుల సంచారం..**

మరోవైపు పూర్ణ మార్కెట్లో పశువుల సంచారం యదేచ్ఛగా సాగుతుంది. పశువుల సంచారం కారణంగా ఇటు వ్యాపారులు అటు మార్కెట్ కి వచ్చే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో మార్కెట్ల లోకి ప్రవేశించిన రెండు పశువులు కొట్లాటకు దిగి బీభత్సం సృష్టించాయి. అలాగే మార్కెట్ కు వచ్చిన పలువురిని పొడిచి గాయపరిచిన సందర్భాలు ఉన్నాయి. అలాగే ఒక గర్భిణీ మహిళ పై కూడా ఇక్కడ పశువులు దాడి చేశాయి. అయినప్పటికీ మార్కెట్లోని పశువుల సంచారాన్ని నిలువరించడంలో అధికారులు విఫలమయ్యారు.

## జగన్ పర్యటనపై భయం ఎందుకు?

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 9వ తేదీకి నిర్ణయించిన జగన్ పర్యటనలో ఎలాంటి మార్పు లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత కురసాల కన్నబాబు తెలిపారు. జనంలో జగన్‌పై పెరుగుతున్న అభిమానాన్ని చూసి అధికార పార్టీ వర్గాలు భయపడుతున్నాయని వ్యాఖ్యానించారు. "ప్రజల మద్దతు జగన్‌గారికి ఎప్పటిలాగే నిలకడగా ఉంది. అదే భయం ఇప్పుడు అధికారంలో ఉన్నవారికి కలుగుతోంది," అని కన్నబాబు విమర్శించారు. జగన్ పర్యటనకు ప్రజల్లో ఉత్సాహం పెరుగుతుండగా, అధికార పార్టీ అనుచరులు మాత్రం తమ స్థిరత కోల్పోతున్నారని ఆయన పేర్కొన్నారు.

## ప్రజాభిప్రాయ సేకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ప్రజలు



**పెదగంట్యాడ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పెద గంట్యాడ దరి గంగవరం పోర్ట్ సమీపంలో అంబుజా సిమెంట్ కంపెనీ నిర్మాణంపై పెదగంట్యాడ క్రీడా మైదానంలో బుధవారం నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ అధ్యంతము నిరసనలు, ఉద్రిక్త వాతావరణం మధ్య నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నించారు. అయితే స్థానికులు వేల సంఖ్యలో వేదిక వద్దకు చేరుకొని అధికారులు గో బ్యాక్, సిమెంట్ పరిశ్రమ నిర్మాణంతో మా జీవితాలు నాశనం చేయవద్దు అంటూ నినాదాలు చేశారు. వేదిక వద్ద కుర్చీలను విరగొట్టారు. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆ ప్రాంతంలో ప్రజల ఆగ్రహం వెల్లువెత్తింది. పోలీసు బందోబస్తు అధికంగా ఉన్నప్పటికీ ప్రజలను అడ్డుకునే సాహసం పోలీసులు చేయలేదు. ముందస్తు చర్యలలో భాగంగా కొంతమంది కార్పొరేటర్లు, నిర్వాసిత నాయకులు, వామపక్షాలను గృహనిర్బంధం చేశారు. గంట గంటకు ప్రజలలో ఆగ్రహం వ్యక్తం కావడంతో పరిస్థితి అదుపుతప్పుతోందని భావించిన అధికారులు చేసేదేమీ లేక ప్రజాభిప్రాయ సేకరణ తాత్కాలింగా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు మధ్యాహ్నం నాలుగు గంటలకు పెదగంట్యాడ తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్, పెదగంట్యాడ తాసిల్దార్ తదితరులు డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, వైసీపీ గాజువాక నియోజకవర్గ ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, నిర్వాసిత నాయకులు పులి వెంకట రమణారెడ్డి, అన్ని పార్టీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభిప్రాయ సేకరణ తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని అధికారులు ప్రకటించారు. తిరిగి ప్రజాభిప్రాయ సేకరణ ఎప్పుడు నిర్వహిస్తామన్నది 15 రోజుల తర్వాత ప్రకటిస్తామని తెలిపారు.



# ఏయూ రెక్టార్ గా ఆచార్య పి. కింగ్



**విశాఖఎడ్యుకేషన్, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం రెక్టార్ గా ఆచార్య పి.కింగ్ నియమిస్తూ ఏయూ వి సి ఆచార్య జి.పి. రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేసాడు. ఈసందర్భంగా ఏయూ పరిపాలనా విభాగం రెక్టర్ ఛాంబర్ లో బుధ వారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ ఆచార్య ఎన్. విజయమోహన్, మహారాణిపేట మహిళా హాస్టల్ చీఫ్ వార్డెన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ప్రొఫెసర్ టి. షారోన్ రాజు, సి పిడిఓఈ డైరెక్టర్ ఏ యూ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య డి.ఎ నాయుడు, యుజి ఎగ్జామినేషన్ అసోసియేట్ డీన్ ఆచార్య సి. ఇమ్మానియేల్ రాజ్, ఇంటర్నేషన్ హాస్టల్ చీఫ్ వార్డెన్ ఆచార్య ఎన్. ఎం. యుగంధర్, ఆచార్య శాంబిరెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ సాంబమూర్తి, తరితర ఆచార్యులు డైరెక్టర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ తదిరులు అభినందనలు తెలియజేశారు.

**ఆచార్య కింగ్ ప్రతిభ**

బెస్ట్ టీచర్ అఫ్ ది కాలేజ్ ది ఇయర్ 2017 –18 లో అందుకున్నారు. టీచింగ్ అవార్డు, స ర్వేపల్లి రాధాకృష్ణ అవార్డు బెస్ట్ అకడమీషియన్ ది ఇయర్ అవార్డు, 2006 ఆచార్యునిగాను,



2019 నుంచి 22 వరకు కెమిస్ట్రీ ఇంజనీరింగ్ హెడ్ గాను, 2018 నుంచి 19 వరకు కృష్ణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా సమర్థ వంతంగా పనిచేసారు. ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ డైరెక్టర్, బోర్డ్ స్టడీస్ చైర్మన్, వార్డెన్ గాను విధులు నిర్వహించారు. పి ఎచ్డి గైడ్ గా పలు స దస్సులు అంతర్జాతీయ జాతీయ సదస్సుల్లో పాల్గొనడంతో పాటు సదస్సులు నిర్వహించారు. కృష్ణా యూనివర్సిటీ ఎపి లియేషన్ కమిటి మెంబర్ గా ను వ్యవహరించారు. పండింగ్ ఏజన్సి రీ సెర్చ ప్రాజెక్టులు కూడా విజయ వంతంగా నిర్వహించారు.

# జీఎస్టీ 2.0 పై విద్యార్థులకు అవగాహన



**ఆనందపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం సెప్టెంబర్ 21వ తేదీన నూతన జీఎస్టి 2.0 అమలు చేస్తున్న సందర్భంగా తర్లువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతన జీఎస్టి రేట్లు ఐదు శాతం మరియు 18 శాతానికి వచ్చే వస్తువుల వివరాలను తెలియపరిచారు పాఠశాల విద్యార్థులు జీఎస్టి అక్షర రూపంలో ఫిజికల్ డైరెక్టర్ మాధవ ఆధ్వర్యంలో జీఎస్టి నమూనాను విద్యార్థులతో ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ఉపాధ్యాయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భారీ అన్న సంతర్పణ



**ఆనందపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** లక్ష్మీ పైడితల్లమ్మ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ అన్న సంతర్పణ ఆనందపురం మండలం వేములవలస జంక్షన్ లో శ్రీ లక్ష్మీ పైడితల్లమ్మ ఆటో స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా దేవి అమ్మవారి మహా అన్నదాన కార్యక్రమం శుక్రవారం 10వ తేదీన విగ్రహం వద్ద ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున భక్తులందరూ వచ్చి అన్న సమారాధనలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరారు. అలాగే ఆదివారం సాయంత్రం దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన కార్యక్రమం నిర్వహిస్తామని మేళతాళాలతో వాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవారి నిమజ్జన కార్యక్రమం భక్తులు మధ్య అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని శ్రీ లక్ష్మీ పైడితల్లమ్మ ఆటో స్టాండ్ యూనియన్ ఉత్సవ కమిటీ తెలిపారు.

# జూ పార్కులో ముగిసిన వన్యప్రాణుల వేడుకలు

**- చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి. ఎం. దివాన్ మైదిన్**

**- వేడుకలకు స్పందన కరువు**

**ఆరిలోవ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:**వన్యప్రాణులు మన కుటుంబంలో భాగం అని భావించినప్పుడు వాటి మనకు ఎటువంటి ముప్పు వాటిల్లదని చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ బి. ఎం. దివాన్ మైదిన్ అన్నారు. బుధవారం జూ పార్కులో జరిగిన వన్యప్రాణ సప్తాహ వేడుకలు ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వణ్య ప్రాణుల మనుగడకి నష్టం వాటిల్లితే మానవాళికి కూడా ఎంతో నష్టమని గుర్తు చేశారు. అటవీ శాఖ రీజినల్ హెడ్ బి. బాలాజీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలు పర్యావరణము, వన్యప్రాణుల సంరక్షణ పై అవగాహన కలిగించుకోవాలని కోరారు. జూక్యురేటర్ మంగమ్మ మాట్లాడుతూ ఈనెల రెండో తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగిన ఈ సప్తాహ వేడుకల్లోవిశాఖ నగరం నుండి కాకుండా ఇతర ప్రాంతాల నుండి కూడా వచ్చి పోటీల్లో పాల్గొనడంఆనందంగావుందన్నారు. చిత్రలేఖనం పోటీలో ప్రథమ బహుమతి సాధించిన కంచరపాలెం కేంద్రీయ, విద్యాలయం విద్యార్థిని కవిషా దుర్గా కు, ఇతర విజేతలకు అతిథులు బహుమతులు పంపిణీ చేశారు.ముగింపు వేడుకలకు స్పందన కరువు:ప్రతి ఏడాది సప్తహ వేడుకల ముగింపు గొప్ప పండగ లా ఎంతో అలంకరణలతో,జనసందోహం



తో చూడముచ్చటగా ఇది వరకు వుండే క్యూరే టర్ లు జరుపుకొనేవారు. బయోస్కోపీ బిల్డింగ్ లోపల అందంగా అలంకరించి అధిక సంఖ్యలో పిల్లలు జంతు ప్రేమికులు హాజరు కావడానికిఅధికారులు తగు శ్రద్ధ తీసుకునేవారు. కానీ ఈ ఏడాది తక్కువ సంఖ్యలో హాజరు కావడంతో హాలు వెలవెల పోయింది.హాల్ లో సగం మంది జూ స్టాఫ్ తోనే నింపి కార్యక్రమం చేసేసారు.నిధులు కొరత లేదా నిధులు కోతో తెలియదు గాని కార్యక్రమానికి వచ్చేవారికి బాటిల్ మంచి నీరు కూడా అందించడం కనిపించలేదు.అలాగే జూ ప్రవేశ ద్వారం వద్ద 12 ఏళ్ల పిల్లలకు ఉచిత ప్రవేశమని బ్యానర్లు లేకపోవడంతోకొంతమంది చిన్నారులు తల్లిదండ్రులు పిల్లలకు కూడా టికెట్లు తీసి,ఉచిత ప్రవేశ అవకాశాన్నివినియోగించుకోలేకపోయారు.

# మెడికవర్ లో మహిళలకు ఉచిత క్యాన్సర్ స్కానింగ్ ప్రారంభం




**ఆరిలోవ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మహిళల లో వచ్చే క్యాన్సర్ పై నెల రోజుల ఉచిత స్కానింగ్ ను ఆరిలోవ హెల్త్ సిటీలో గల మెడికవర్ హాస్పిటల్లో బుధవారం ప్రారంభించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలను ప్రపంచ రొమ్ము క్యాన్సర్ అవగాహనా నెల గా పురస్కరించుకొని మహిళల ఆరోగ్యం, ముందస్తు రోగ గుర్తింపు, క్యాన్సర్ నిరోధక వైద్యంపై ఒక నెలపాటు ఉచిత బ్రెస్ట్ మరియు సర్వైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ ను డా. సంధ్యా దేవి, ప్రిన్సిపల్, ఆంధ్ర మెడికల్ కాలేజ్, కె.జి.హెచ్. ప్రారంభించారు.డా. రమావత్ దేవ్, చీఫ్ మెడికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ క్యాన్సర్ నియంత్రణ కు అవగాహన, సులభంగా లభ్యమయ్యే వైద్య సేవలు అత్యంత ప్రాధాన్యం కలవని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సహిత్య, డా. కార్తీక్ చంద్ర, డా. ఎ. రమేష్, డా. అభిలాష్, సెంటర్ హెడ్ డా. కిరణ్ పాల్గొన్నారు. మహిళలు తమ ఆరోగ్యంపై చురుకైన భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు.ఉచిత స్క్రీనింగ్ సేవలు ప్రతి సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, విశాఖలో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

# రీ సర్వేను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి దామోదర్ రావు



**పద్మనాభం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదర్ రావు సమక్షంలో రిసర్వే ప్రారంభించడం జరిగింది. మొదటిరోజు సర్వేనెంబర్ 516, 517 లో రీ సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ రిసర్వే కొరకు ఒక వీఆర్వో ఇద్దరూ సర్వేయర్లు ఒక విఆర్ఏ ఒక్కో బృందంగా ఏర్పడి రీ సర్వే చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఇలా బృందాలుగా ఏర్పడిన సిబ్బంది ఏ సర్వే నెంబర్కు రీ సర్వే చేయబడుతుందో సంబంధిత రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వడం జరుగుతుందని సంబంధిత రైతు తమ భూమికి సంబంధించిన పత్రాలును సిబ్బందికి ఇవ్వాలని, ఏ సర్వే నెంబర్లు రీ సర్వే చేయబడుతుందో ఆ భూమి కి సరిహద్దు రైతులు కూడా ఉండాలని అన్నారు. రీ సర్వీస్ సిబ్బందికి పూర్తిగా సహకరించాలని అప్పుడే కచ్చితత్వంతో భవిష్యత్తు లో ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సజావుగా రీ సర్వే చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి కే దామోదర్ రావు మాట్లాడుతూ రీసర్వేను ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని రైతులు తమ భూమికి సంబంధించి అన్ని వివరాలను రీ సర్వే బృందం వారికి తెలియజేయాలని ప్రతి రైతు రీ సర్వే వల్ల లబ్ది పొందుతారని, తమ తర్వాత తరాల వారికి కూడా ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.

# రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన నాగోతి సూర్యప్రకాష్

**మధురవాడ, అక్టోబరు 8, మేజర్‌న్యూస్:** మధురవాడ నగరంపాలెం కు చెందిన నాగోతి సూర్యప్రకాషరావు నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ గా బుధవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో చైర్మన్ మరుపిల్ల తిరుమలేష్ తో పాటు మరియు మిగతా డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కూటమికి చెందిన రాష్ట్రవ్యాప్త మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కార్పొరేషన్ చైర్మన్లు అతిరథ మహారథులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు యువనాయకుడు



గంటా రవితేజ మరియు భీమిలి నియోజకవర్గం జనసేన ఇంచార్జి పంచకర్ల సందీప్ హాజరయ్యి చైర్మన్ తిరుమలేసు ను మరియు డైరెక్టర్ల పోతిన పైడిరాజు (చిన్ని) జనసేన బాలు నాగోతి అనిత తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ నాగోతి సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు మరియు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగరాల సామాజిక వర్గ పెద్దలు యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నగరాల సామాజిక వర్గ ఐక్యతను చాటిచెప్పారు. మరియు మధురవాడకు చెందిన పోతిన ప్రసాదు, బైపిల్ల పైడిరాజు, పోతిన ఎల్లంనాయుడు, గొల్లంగి ఆనంద్ బాబు, పిల్లా మోహన్ కృష్ణ, నాగోతి శివాజీ, నాగోతి వెంకట్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు న్యాయవాది కు అభినందనలు

**- బుడుమూరి గోవింద్**



**ఆరిలోవ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** విశాఖ జిల్లా కోర్టు ప్రధాన న్యాయవాదిగా చార్జ్ తీసుకుంటున్న బుగత సత్యన్నారాయణని వారి చాంబర్లో ప్రముఖ న్యాయవాది, విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు , 9వ వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బుడుమూరి గోవింద్ మర్యాదపూర్వకం కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు.




### స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ్ దివాస్‌లో అవార్డు గ్రహీతలుకు ఎమ్మెల్యే, బుడా చైర్మన్‌లు అభినందనలు



**బాడంగి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ్ దివాస్‌లో బాడంగి మండలానికి మూడు అవార్డులు అందుకున్నా ఆకులకట్ట గ్రామం జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామ అవార్డును అందుకున్న గ్రామ సర్పంచ్ యు సత్యనారాయణ ను, ముగడ, తెంటు వలస గ్రామ క్లాప్ మిత్రులకు, ముగడ గ్రామంలోని ఎస్ హెచ్ జి సంస్థ సభ్యులకు, అవార్డులు అందుకున్నందుకుగాను వారిని బుధవారం బొబ్బిలి బుడా కార్యాలయంలో ఎమ్మెల్యే బేబీ నాయన, బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు లు కలిసి వారికి ఘనంగా సత్కారాలు చేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ వారిని ఆదర్శంగా తీసుకొని"గ్రామంలోని పరిశుభ్రత, పారిశుధ్యం, పచ్చదనం, వ్యర్థాల నిర్వహణలో నూతన పద్ధతులు అవలంబించాలన్నారు.

# చెరువు కాదండీ గర్భాం – గరివిడి రోడ్డే.!



## ఎన్నో ఏళ్లగా..ఇంకెన్నాళ్లీ కష్టాలు

## గరివిడి–గర్భాం రోడ్డుకు ఎంత కష్టం వచ్చింది!

## పాలకులు స్పందించరు, అధికారులు కానరారు

**మెరకముడిదాం అక్టోబరు 8 మేజర్ న్యూస్ :** ఎన్నో ఏళ్ల నిరీక్షణ, ఇంకెన్నాళ్లీ రోడ్డు కష్టాలు, అదిగో, ఇదిగో అనడం తప్ప రోడ్డు పనులు కు మోక్షం లేదా! అధికార్లు కానరారు. పాలకులు పట్టించుకోరు. వెరసి కనుచూపు మేరలో గరివిడి –గర్భాం రోడ్డు పనులు జరిగే అవకాశాలు కనిపించలేదు. రోజూ కొన్ని వందల వాహనాలు, తిరిగే ఈ రహదారికి మాత్రం పురిటి నొప్పులు తప్పడం లేదు. 2016– 2017 ఆర్థిక సంవత్సరంలో అప్పటి మంత్రి వర్యులు శ్రీమతి కిమిడి. మృణాళిని గారు మంత్రి గా ఉన్నప్పుడు ఈ రహదారి పనులు పూర్తి స్థాయిలో జరిగాయి. ఈ రోడ్డు వేసిన తరువాత రెండు సార్లు ప్రభుత్వాలు మారాయి. అయినా రహదారి కష్టాలు తీర లేదు. "అడుగు కో మడుగు,గజానికో గొయ్యిల"తో నేటికీ ఈ రోడ్డు దర్శనమిస్తోంది. 20 నిముషాలలో గరివిడి– నుండి గర్భాం చేరాల్సిన ప్రయాణం గంటల తరబడి పడుతోంది. బాటసారులను ప్రమాద అంచుల్లోకి రమ్మని ఆహ్వానిస్తోంది. ఈ రోడ్డులో ఇది వరకు ప్రాణాలు పోగొట్టుకున్న వారూ ఉన్నారు. రోడ్డులో రెండడుగుల లోతులో ఏర్పడిన గుంతలు వర్షాలు కు చెరువులను తలపిస్తున్నాయి. "ఎడారిలో వయసిస్సుల్లా" నిండి కుండలా ఈ గుంతలు చూడడానికి చదునుగా కనిపిస్తున్నా, ఆ నీటిలో వాహన దారులు దిగితే అటునుంచి ఆసుపత్రిలో చేరాల్సిందే. ఇలా చెప్పు కొంటూ పోతే వాహన దారులు ఇబ్బందులు వర్ణనాతీతం. పాలకులు మారినప్పుడల్లా, ఈ రోడ్డు కష్టాలు వారి దృష్టికి తీసుకు వెళ్ళినా,అవిగో రెండు కోట్లు, ఇవిగో మూడు కోట్లు మంజూరు అంటూ పత్రికా ప్రకటనలు ఇవ్వడమే తప్ప రోడ్డు బాగుకు మాత్రం అధికారులు చర్యలు తీసుకోవడం లేదు. ఎందరు పాలకులు మారినా ఇదే పాట. ఇంతకీ ఈ రోడ్లను పర్యవేక్షణ చేసే ఆర్ అండ్ బి అధికార్లు అయినా ఉన్నారా! అంటే వారూ కానరారనే విమర్శలు వస్తున్నాయి. ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఆచూకీ కాస్తా చెప్పండని వాహనదారులు సెటైర్లు వేస్తున్నారు. మరమ్మతులు కు గురైన నాటి నుండి నేటి వరకూ, ఆ రహదారికి "ప్యాచ్ లు వేయడం" తప్ప రోడ్డు నిర్మాణంనకు అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేదు. ప్రయాణీకుల కష్టాలు చూడలేక ఆ మధ్యన మెరకముడిదాం మండల వైయస్సార్ పార్టీ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కోట్ల. విశ్వేశ్వర రావు ఉరఫ్ వెంకటరావు వాహనదారులు కష్టాలు తొలగించే విధంగా రెండు మార్లు సొంత నిధులతో, గుంతలు పూడ్చిన కారణంగా కొన్ని నెలలు ఇబ్బందులు తప్పాయి. కొందరు లారీ ఓనర్లు కూడా బాగు చేసిన సందర్భాలు ఉన్నాయి. కొన్నాళ్ళుకు రోడ్డు పాడై కష్టాలు మొదటికే వచ్చాయి.ఆ రహదారి గుండా ప్రయాణం చేయాలంటే నరకానికి బాటలు వెతుకు కోవడమేనని వాహనదారులు వాపోతున్నారు. ఈ రోడ్డు ప్రయాణం లో మరణించిన వారూ, అవయవ లోపాలకు గురైన వారూ ఉన్నారు. నెల కిందట ఒక వ్యక్తి ఇదే రోడ్డులో మరణించిన విషయం తెలిసిందే. రోడ్డు పాడడానికి కారణాలు అనేకం ఉన్నాయి. గరివిడి – రాజాం మధ్య ఉన్న చీపురుపల్లి రైల్వే బ్రిడ్జి గత కొన్నేళ్లుగా నిర్మాణం లో ఉండడంతో అటు వైపు వెళ్ళే బారీ వాహనాలు ఈ రహదారి మీద గా రావడంతో రోడ్డంతా చిద్రమై పోయింది. దీనికి తోడు ఈ మార్గం గుండా నే బొబ్బిలి, సాలూరు వంటి ప్రాంతాలకు భారీ వాహనాలు ప్రతీ రోజూ పోతుంటాయి. దానికి తోడు



మెరకముడిదాం మండలం లో ఫెర్రో అల్లాయస్ కంపెనీలు అధికంగా ఉండటం తో వందలాది లారీలు తిరిగి ఆ మార్గం గుండా వెళ్ళే ద్విచక్ర వాహన దారులు కళ్ళల్లో నీళ్ళు తెప్పిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు , పాలకులు స్పందించి వాహనదారులు కళ్ళల్లో వచ్చే కన్నీళ్లును తుడిచే విధంగా ఈ గరివిడి – గర్భాం రహదారి బాగుకు చర్యలు తీసుకోవాలని చీపురుపల్లి, మెరకముడిదాం , గరివిడి, గుర్ల మండలాల ప్రజల తో పాటు ఈ రోడ్డుతో కనక్టివిటీ ఉన్న దత్తిరాజేరు, బొబ్బిలి, సాలూరు మండలాలు కు చెందిన వాహన దారులు కోరుతున్నారు.

### పండుగ విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు

– సహాయ కమిషనర్ శిరీష



**విజయనగరం కార్పొరేషన్, అక్టోబర్ 8 : మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర ఇలవేలుపు, భక్తుల పాలిట కొంగుబంగారం శ్రీ పైడితల్లి అమ్మవారి సిరిమాను మహోత్సవం అత్యద్భుతంగా, విజయవంతంగా జరిగిందనీ ఆలయ సహాయ కమిషనర్ కె.శిరీష తెలిపారు. అమ్మవారి సిరిమాను సంబరాన్ని సంప్రదాయబద్ధంగా ప్రశాంతంగా నిర్వహించడానికి కృషిచేసిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సిరిమానోత్సవం విజయవంతం అయ్యేందుకు కృషిచేసిన ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, పోలీసు, రెవెన్యూ యంత్రాంగానికి, మున్సిపల్ సిబ్బందికి, ఆలయ అధికారులకు, పూజారులకు, విద్యుత్, అటవీశాఖ, ఆర్ అండ్ బి అధికారులకు, ఉత్సవానికి విశేష ప్రాచుర్యం కల్పించిన మీడియా ప్రతినిధులకు, ముఖ్యంగా సంపూర్ణ సహకారాన్ని అందించిన భక్తులందరికీ ఒక ప్రకటన ద్వారా కృతజ్ఞతలు తెలియజేశారు. శ్రీ పైడితల్లి అమ్మవారు అందరిని చల్లగా చూడాలని ఈ సందర్భంగా శిరీష ఆకాంక్షించారు.

# న్యాయపరమైన రక్షణ.. కల్పించాలి సంరక్షణ

## – భోగాపురం సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ దామోదర్



**భోగాపురం, అక్టోబర్ 8: మేజర్ న్యూస్ :** ప్రజలకు న్యాయపరమైన భద్రత కల్పించే దిశగా మన నిర్ణయాలు ఉండాలని, అప్పుడే మన వ్యవస్థకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ అన్నారు. బుధవారం సాయంత్రం భోగాపురం సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ ఆకస్మిక సందర్శన చేశారు. 112 నెంబర్ పనిచేసే విధానాన్ని నేరుగా స్టేషన్ నుండే పరిశీలించారు. విజయవాడ డిజి కార్యాలయం నుండి విజయనగరం కంట్రోల్ రూమ్ కి ఫిర్యాదు రావడం, అక్కడ నుండి ఏదైతే లిమిట్స్ ఉందో సమస్యను వారికి తెలియజేసే సమయాన్ని పరిశీలించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండాలని ఫిర్యాదులకు వచ్చే ప్రతి ఒక్కరిని గౌరవప్రదంగా వారిని ఆహ్వానించి ఫిర్యాదులు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా యువత చెడు మార్గంలో, చెడు వ్యసనాల బారిన పడకుండా వారిలో అవగాహన కల్పించే కార్యక్రమాలతో పాటు ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ కె. దుర్గాప్రసాద్, ఎస్సై సూర్యకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

### స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర అవార్డు అందుకున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ . జి ప్రసన్నలక్ష్మి




**కొత్తవలస అక్టోబర్ 7 మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో పాఠశాలలు చదువు బోధించే పాఠశాలనే కాకుండా సమాజంలో సరికొత్త సంస్కారాలకు పునాది వేయగల వేదికలుగా మారనున్న ఆలోచనకు సాక్ష్యంగా నిలిచింది కొత్తవలస మండలంలోని అర్ధన్నపాలెం సమీపంలో గల ఆదర్శ పాఠశాల జిల్లా కేంద్రం కేంద్రమైన విజయ నగరంలో సోమవారం జరిగిన స్వర్ణంధ్ర స్వచ్ఛంద అవార్డు 2025 ప్రధానోత్సవంలో రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జి.ప్రసన్నలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.




## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం నిషేధం

**- ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి**



**శ్రీకాకుళం, అక్టోబరు 08, మేజర్‌న్యూస్ :** బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం,పబ్లిక్ ప్రదేశాలలో న్యూసెన్స్ సృష్టించిన వారిపై చట్టపరంగా చర్యలు తోపాటు జైలు శిక్ష తప్పదు అని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి హెచ్చరించారు.ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ ఓ ప్రకటన జారీ చేశారు.

**మద్యం మత్తులో వీరంగం చేసిన వ్యక్తికి 45 రోజులు జైలుశిక్ష**

మద్యం మత్తులో రొడ్డుపై వీరగం చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగించిన తమిరి సాయి (24) కి సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు 45 రోజుల జైలు శిక్ష విధించారు అని తెలిపారు. సోమవారం శ్రీకాకుళం నగరంలో పొట్టి శ్రీరాములు కూడలి వద్ద ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తుండగా సాయి అనే యువకుడు మద్యం సేవించి ద్విచక్రవాహనం నడుపుతూ ట్రాఫిక్ పోలీసులకు పట్టుబడి రోడ్డుపై వీరంగం చేసి వాహన రాకపోకలకు అంతరాయం కలిగించాడు.ఈ సంఘటనలో నిందితుడైన సాయిని ట్రాఫిక్ సీఐ నాగరాజు సదురు వ్యక్తిని అదుపులోకి తీసుకొని శ్రీకాకుళం సెకెండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి ఎదురుగా హాజరుపరచగా మెజిస్ట్రేట్ వారు 45 రోజుల జైలుశిక్ష విధించిచారు. ఇలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిపై ఇప్పటికే జిల్లా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర రెడ్డి హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై డ్రంక్.. డ్రైవింగ్ కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేసి, జైలు శిక్షతో పాటు భారీ జరిమానాలు విధించడం జరుగుతుంది అని అన్నారు.పబ్లిక్ ప్రదేశాలలో ఇబ్బందికరంగా అసభ్యంగా ప్రవర్తించినా, శాంతి భద్రతలకు భంగం కలిగించేలా న్యూసెన్స్ సృష్టించినా చట్ట ప్రకారం కఠినమైన చర్యలు,రిమాండ్‌తో పాటు జైలు శిక్ష తప్పనిసరిగా ఎదుర్కోవలసి ఉంటుంది.మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలకు గురై తమ ప్రాణాలను మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతుందని గుర్తుంచుకోవాలి. కుటుంబ సభ్యులు, స్నేహితులు కూడా ఈ విషయంపై బాధ్యతగా వ్యవహరించి, మద్యం సేవించిన వారు వాహనాలు నడపకుండా నియంత్రించాలని కోరారు.

## పిడుగుపాటు బాధితులను పరామర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



**టెక్కలి, అక్టోబరు 8, మేజర్‌న్యూస్:** మెలియా పుట్టి మండలం గంగ రాజ పురం లోని ఓ గ్రానైట్ క్వారీ వద్ద పిడుగుపాటుకు గురైన బాధితులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా పోలీస్ సూపరిండెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మహేశ్వర రెడ్డి తో కలిసి బుధవారం పరామర్శించారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి సంఘటన జరిగిన విషయాలను అడిగితెలుసుకున్నారు. కూలి పనులు చేస్తూ పిడుగుపాటుకు గురై షాక్ నుండి బయటపడిన తీరును జిల్లా కలెక్టర్ కు బాధితులు వివరించారు. ఇటువంటి దుర్ఘటన జరగడం దిగ్భ్రాంతి చెందానని, విచారకరమని అన్నారు . చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి ఆరా తీశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. అత్యవసరమైన పరిస్థితిలో శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించాలని వైద్యులను సూచించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని, త్వరలో కోలుకునే విధంగా వైద్య సేవలు అందిస్తామని, అధైర్య పడవద్దు అని కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంగళవారం సాయంత్రం పిడుగుపాటు ప్రమాదంలో ముగ్గురు గ్రానైట్ కార్మికులు మృతి చెందిన విషయము విధితమే. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గురు కార్మికులు చనిపోగా, జిల్లా ఆస్పత్రిలో నలుగురు క్యాజువల్టీ వార్డులో చికిత్స పొందుతున్నారన్నారు. మరొకర పరిస్థితి విషమంగా ఉండటంతో మెడికవర్ హాస్పిటల్ కి తరలించామని తెలిపారు. ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వెల్లడించారు.

## వసప కేజీబివి “యస్ ఓ”రాధిక, ఎకౌంటెంట్ పై వేటు

**: అక్రమాల నివేదిక పై కలెక్టర్ చర్యలు**



**కొత్తూరు, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజక వర్గం కొత్తూరు మండలం వసప కస్తూరిభా గాంధీ విద్యాలయం (కేజీబివి) స్పెషల్ ఆఫీసర్ పి రాధిక, ఎకౌంటెంట్ వి శ్రీదేవిని విధులు నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులు సమగ్ర శిక్ష ఎ పి సి కార్యాలయం కు అందాయి. సెప్టెంబర్ 20 న కొత్తూరు తహసీల్దార్ కొప్పల బాలకృష్ణ కేజీబివి ని ఆకస్మికంగా తనికీ చేయగా ష్టాక్ రిజిస్టర్ లో 248 కిలోలు బియ్యం ఉన్నట్లు నమోదు చేశారు. తహసీల్దార్ తనికీ చేసిన సమయంలో 46 బియ్యం పేకట్లు అదనంగా ఉన్నట్లు తహసీల్దార్ గుర్తించి వారిని సీజ్ చేశారు.స్పెషల్ ఆఫీసర్ రాధిక, ఎకౌంటెంట్ వద్ద స్టేట్మెంట్ రికార్డ్ చేసి, చర్యలు కోసం సమగ్ర శిక్ష ఎపిసి నివేదిక పంపించారు. ఎ పి సి నివేదిక పై జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ రాధిక, ఎకౌంటెంట్ శ్రీదేవిని టెర్మి నేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ చేస్తున్న అక్రమాలను బయటకు తెలియకుండాఎకౌంటెంట్ వ్యవహారించిందన్న ఆరోపణలు పై చర్యలు తీసుకొంటున్నట్లు సమాచారం. ప్రభుత్వం పిల్లలకు అమలు చేస్తున్న మెనూ పెట్టకుండా పిల్లలు పొట్టినట్లు ఉన్నతాధికారుల విచారణ లో వెల్లిడైనట్లు తెలిసింది. స్పెషల్ ఆఫీసర్ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా నియోజకవర్గం కూటమి అగ్ర నేత అడ్డుకోవడం వలన చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగిందన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

## జీఎస్టీ 2.0 పై అవగాహన కార్యక్రమం



**నరసన్నపేట, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జిఎస్టి 2.0 అవగాహన కార్యక్రమాన్ని మండల అభివృద్ధి అధికారి విజయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇటీవల తగ్గించిన జిఎస్టి విధానంతో ప్రజలకు కలిగిన లాభాలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు జీఎస్టీ పై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించిన జీఎస్టీ ఫలాలను తెలియజేశారు. నిత్యవసర సరుకులు నుండి అన్ని రకాల వస్తువులపై ధరలు భారీగా తగ్గాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు, కళాశాల ప్రిన్సిపల్ పవన్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం సత్యసాయి 100 గంటల భజన కార్యక్రమం



**నరసన్నపేట, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 100వ జన్మదిన వేడుకలు సందర్భంగా లోక కళ్యాణార్థం వంద గంటల నామ సంకీర్తన భజన కార్యక్రమాన్ని మారుతి నగర్ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. మధ్యాహ్నం రెండు గంటల నుండి 12వ తేదీ ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు ఈ నామ సంకీర్తన భజన కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లాలో గల సుమారు 25 భజన బృందాలు పాల్గొంటాయి. బుధవారం ఉదయం ప్రశాంతి పతాక ఆవిష్కరణ కార్యక్రమం మారుతి నగర్ సత్యసాయి మందిర కన్వీనర్ ఎం ఎల్ నాయుడు ఆవిష్కరించారు.నరసన్నపేట జోనల్ కన్వీనర్ వీవీఎస్ఎన్ మూర్తి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలయ్యింది. కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ సమన్వయకర్త పప్పల నాగేశ్వరరావు, పూర్వపు మహిళా జిల్లా సేవాదళ్ సమన్వయకర్త శ్రీమతి అమ్మాయమ్మ, ముద్దాడ గోపాలరావు, జగ్గు నాయుడు, జామి రామకృష్ణ పొట్నూరు మోహన్ రావు, సిహెచ్ ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాలిహుండంను సందర్శించిన గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు



**శ్రీకాకుళం, అక్టోబరు 8 , మేజర్‌న్యూస్:** శాలిహుండం బుద్ధిస్ట మాన్యుమెంటును గోవా రాష్ట్ర గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు సందర్శించారు. బుధవారం శ్రీకూర్మనాధ స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం అనంతరం ఆయన శాలిహుం డంను పరిశీలించి అక్కడ ఉన్న గైడ్ బుద్ధిస్ట మాన్య మెంటుకు సంబంధిం చిన వివరాలను ఆయనకు వివరించారు. అనంతరం అక్కడ నుండి బుద్ధిస్ట మ్యూజియంను పరిశీలించి అక్కడ ఉన్న గైడ్ గవర్నర్ కు మ్యూజియం వివరాలను తెలియజేశారు. గవర్నర్ తో పాటు విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసన సభ్యులు గొండు శంకర్, విజయనగరం శాసన సభ్యులు పూసపాటి అతిథి, ఆర్డీఓ కె. సాయి ప్రత్యూష, తహసీల్దార్ చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు వ్యాక్షిన్ లో నిర్లక్ష్యం

**- అవగాహన కల్పించడంలో కొంతమంది ఆశలు విఫలం**

**- నౌపడ పిహెచిసి లో సిబ్బంది ఇష్టారాజ్యం**

**- కానరాని డిఎం అండ్ హెచ్ ఓ పర్యవేక్షణ**



**సంతబొమ్మాళి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో నౌపడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ లపై వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామాలలో స్పెషల్ డ్రైవ్ కింద వ్యాక్సిన్ వేసే ప్రక్రియ మరి నిర్లక్ష్యంగా సాగుతోందని చెప్పవచ్చు. వ్యాక్సిన్ చేయాల్సిన సమయానికి చిన్నారులకు వేయకుండా వేరే వేరే చోట్లకి రమ్మంటూ తిప్పుతున్నారని తల్లితండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రులు ఏమైనా ప్రశ్నిస్తే కొంతమంది ఆశలు దురుసుగా ప్రవర్తిస్తున్నారని వారు తెలుపుతున్నారు. చిన్నపిల్లలకు సరైన సమయంలో వ్యాక్సిన్లు వేయించలేక, అదే విధంగా ప్రయాణ భారం కూడా తల్లిదండ్రుల పై ఇబ్బంది పడేలా గురి చేస్తున్నారు. అనుకున్న సమయానికి వ్యాక్సిన్ సెంటర్లు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లినప్పటికీ అక్కడ వ్యాక్సిన్లు వేయకపోవడతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై పిహెచ్ఎన్ఈవోలను ప్రస్తావించగా గత కొద్ది రోజుల క్రితం ఏఎన్ఎం , ఆశ లకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించామని , వ్యాక్సిన్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు కలగకూడదని సూచించామని, కొంతమంది ఆశలపై వచ్చిన ఫిర్యాదు మేరకు వైద్యాధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. వ్యాక్సిన్ ప్రక్రియపై తల్లిదండ్రులకు ఇంటి వద్దకు వెళ్లి వైద్య సిబ్బంది ఆశలు అవగాహన కల్పించాల్సి ఉన్నప్పటికీ ఫోన్ లో తూ తూ మంత్రంగా సమాచారం అందిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం సీతానగరం అంగన్వాడి కేంద్రంలో జరిగిన వ్యాక్సిన్ ప్రక్రియకు నౌపడ గ్రామానికి చెందిన గుడియా బిన్ను, రాయల గోపి, జమ్మా అరుణా , బొంగు మాధవి ల పిల్లలకు వ్యాక్సిన్ వేశారని, నౌపడ లో వ్యాక్సిన్ వేయకుండా వ్యాక్సిన్ వేసేటప్పుడు సమాచారం ఇవ్వకుండా సంబంధిత ఆశ నిర్లక్ష్యం వహించిందని తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చిన్నపిల్లలకు వేసే వ్యాక్సిన్ల ప్రక్రియ తూతూ మంత్రంగానే సాగుతుందని పెదవి విరుస్తున్నారు. ఓవైపు సిబ్బంది నిర్లక్ష్యంతో మరోవైపు సకాలంలో వ్యాక్సిల అందకపోవడంతో చిన్నపిల్లలకు టీకాలు వేయించలేకపోతున్నారు. ప్రభుత్వ వైద్యంపై పటిష్ట ప్రణాళిక రక్షిస్తున్నప్పటికీ వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తల నిర్లక్ష్యం ప్రభుత్వ ఆశయాలకు గండి కొడుతోంది. నిరుపేదలకు మెరుగైన వసతులు వైద్యం సమకూర్చినప్పటికీ ప్రభుత్వ ఆసుపత్రులలో అందించడంలో విఫలమవుతున్నారు. చిన్నపిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియపై జిల్లా అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కొంతమంది ఆశలకు ఇష్టారాజ్యంగా మారింది. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారి చిన్నపిల్లల వ్యాక్సిన్ పంపిణీ ప్రక్రియలో తగిన జాగ్రత్తలు తీసుకొని క్రింది సాయి సిబ్బంది వైద్య శాఖ ఉద్యోగులకు తగిన జాగ్రత్తలతో సకాలంలో వైద్య సేవలు అందించాలా చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఈ 16 న 4వ జోన్ లో బహిరంగ వేలం

**జోనల్ కమిషనర్ ఎమ్ .మల్లయ్య నాయుడు.**



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ 4వ జోన్ లో పలు వాణిజ్య సముదాయాల దుకాణాలకు, ఒక కళ్యాణ మండపం, ఒక మార్కెట్, జీవీఎంసీ మెయిన్ ఆఫీ కాంటీన్ నకు ఈ నెల 16న ఉదయం 11.00 లకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్టు జోన్ జోనల్ కమిషనర్ ఎమ్.మల్లయ్య నాయుడు బుధవారం పత్రికా ప్రకటనలో తెలిపారు. జివిఎంసి 4వ జోన్ (సూర్యబాగ్) పరిధిలోనున్న డైక్స్ ట్యాంక్ వాణిజ్య సముదాయము, జగదాంబ జంక్షన్ వద్ద వాణిజ్య సముదాయము, పాత బస్ స్టాండ్ దు కాణాములు, పద్మనగర్ వాణిజ్య సముదాయము, సూర్యబాగ్ వాణిజ్య సముదాయము, టి.ఎస్.ఆర్ కాంప్లెక్స్ వాణిజ్య సముదాయము, అంగడిదిబ్బ వాణిజ్య సముదాయము లలోని మిగిలిన దుకాణాలకు, జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కాంటీన్, రెల్లి వీధిలోని అంబేద్కర్ కళ్యాణ మండపం, రెల్లివీధి రోడ్ సైడ్ ఫిష్ మార్కెట్లును 3 సంవత్సరముల కాల పరిమితికి గుత్తకు ఇచ్చేందుకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్టు జోనల్ కమిషనర్ తెలిపారు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన వారు దరావత్తు సొమ్ము తదితర పూర్తి వివరాలకు 4వ జోనల్ కార్యాలయం పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించగలరని జోనల్ కమిషనర్ తెలిపారు.

## త్రోబాల్ జట్టు మేనేజర్‌గా యడ్లపల్లి సూర్యనారాయణ




**విశాఖ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** 2025 డిసెంబర్ 15 నుండి 22 వరకు శ్రీలంకలో రత్నాపుర ఇండోర్ స్టేడియం లో మొదటి సౌత్ ఏషియన్ పారా త్రో బాల్ ఛాంపియన్ షిప్–2025 లో పాల్గొనే భారత పారా త్రో బాల్ జట్టు మేనేజర్ గా అత్తిలి గ్రామానికి చెందిన యడ్లపల్లి సూర్యనారాయణ ఎన్నికయ్యారని ఆంధ్రప్రదేశ్ పారా త్రో బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గండా కైలాష్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 ఆగష్టు 30 నుండి 31 వరకు కోయంబత్తూర్ లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్న ఆంధ్ర పారా త్రో బాల్ జట్టు కి మేనేజర్ గా వ్యవహరించారు. ఈ పోటీలలో ఆంధ్ర పారా త్రో బాల్ జట్టు విజేతగా నిలిచిందని కైలాష్ తెలిపారు. శ్రీలంకలో జరిగే ఏషియన్ పారా త్రో బాల్ ఛాంపియన్ షిప్ కు తనపై నమ్మకం ఉంచి ఆ జట్టుకు మేనేజర్ గా అవకాశం కల్పించిన పారా సిట్టింగ్ త్రో బాల్ ఫెడరేషన్ అఫ్ ఇండియా అధ్యక్షులు ఆల్బర్ట్ కి, ఆంధ్ర పారా త్రో బాల్ కార్యదర్శి కైలాష్ రెడ్డి కి యడ్లపల్లి సూర్య నారాయణ కృతజ్ఞతలు తెలిపారు.

## 10 వ వార్డు టిడిపి కమిటీ నియామకం

**- వార్డు అధ్యక్షులుగా గాడు అప్పలనాయుడు**



**ఆరిలోవ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,10 వ వార్డు కార్పొరేటర్ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు పదో వార్డ్ కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ ఆధ్వర్యంలో వార్డు కమిటీ ఎన్నిక ను నిర్వహించారు. ఈ ఎన్నికకు వార్డు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జి, యూనిట్ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్సు, సీనియర్ తెలుగుదేశం నాయకులు, మహిళా నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన కమిటీ : 10 వ వార్డు అధ్యక్షులుగా గాడు అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి వేమల వెంకటరావు, ఉపాధ్యక్షులు చోడు గంజి అప్పలనాయుడు, చనుమోలు శ్రీనివాసరావు , అధికార ప్రతినిధిగా కర్రీ వెంకట రామారావును ఎన్నుకున్నట్లు తెలిపారు.

# విశాఖ పర్యటన అంతా జగన్నాటకమే

**-మెడికల్ కాలేజీ మీద జగన్మోహన రెడ్డి మొసలి కన్నీరు**

**-పర్యటన పేరుతో అల్లర్లు సృష్టించటమే లక్ష్యం**

**- విఎంఆర్ డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్**



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మెడికల్ కళాశాలల పేరుతో మాజీ ముఖ్యమంత్రి జగన్ చేస్తున్న విశాఖ పర్యటన అంత జగన్నాటకమని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు ఒక ప్రకటన లో మండిపడ్డారు. కూటమి పాలనలో ప్రశాంతంగా ఉన్న విశాఖ లో అల్లర్లు సృష్టించి, శాంతి భద్రతల కు విఘాతం కలిగించాలని వైస్సార్సీపీ నాయకులు చూస్తున్నారని, గతంలో వివిధ ప్రాంతాల్లో జగన్ పర్యటన లో ఇలాంటి సంఘటనలు చూశామని పేర్కొన్నారు. జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలు మొదలుపెట్టి అర్ధాంతరంగావదిలేశారని, ?8,500 కోట్ల కు కేవలం ?1,451 కోట్లు మాత్రమే ఖర్చు చేసారని ఆరోపించారు. ప్రజల ఆరోగ్య నిమిత్తం నిధులు కేటాయిస్తే వాటిని పార్టీ కార్యాలయాల భవనాల నిర్మాణాలకు మళ్లించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. పీపీపీ పద్ధతి అంటే నిర్మాణం ప్రైవేట్ దని, నిర్వహణ మాత్రం ప్రభుత్వమే చూస్తుందని, ప్రైవేట్ కి, పీపీపీ కి కనీసం తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆరోపించారు. పేదల కోసం ఉచిత వైద్య సేవలు, ఉచిత విద్య అందించటం కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వైసీపీకి మాత్రం పార్టీ ఆఫీసులే ప్రాధాన్యమని తెలిపారు. మాస్క్, పీపీఈ కిట్ లు అడిగిన పాపానికి దళిత వైద్యుడు సుధాకర్ ను మానసికంగా వేధించి అయన మృతికి కారణమయ్యారని, పీపీఈ కిట్లు, మాస్క్ లు అందించలేని మీరు మెడికల్ కళాశాలను ఎలా పూర్తి చేస్తారనుకున్నారు అని ఎద్దేవా చేసారు. ముందుగా డాక్టర్ సుధాకర్ కుటుంబానికి క్షమాపణ చెప్పని మీరు జిల్లాలో అడుగుపెట్టి అర్హత లేదు అని పేర్కొన్నారు. విశాఖను రాజధాని చేస్తానని ప్రజలను మభ్య పెట్టి విశాఖ లో భూములను దోచుకున్నారని, కేవలం ప్యాలెస్ కట్టడానికి ప్రాధాన్యత ఇచ్చిన మీరు విశాఖలో మరి ఏదైనా అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. కోడి గుడ్డు మంత్రి గా పేరొందిన అమర్నాథ్ విశాఖకు ఎన్ని పరిశ్రమలు తెచ్చారో చెప్పాలని డిమాండ్ చేసారు. ఆయన చేసిన అభివృద్ధి విసన్నపేట వెళ్తే తెలుస్తుంది అని పేర్కొన్నారు. పులివెందుల ఎమ్మెల్యే వై ఎస్ జనగ్మోహనరెడ్డి విశాఖ పర్యటన ను ఉత్తరాంధ్ర ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని, విశాఖ ప్రశాంతంతకు ఎక్కడ భగ్నం కలుగుతుందోనని విశాఖ వాసులు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. విశాఖ రాజధాని పేరిట విశాఖ ను దోచుకున్న జగన్మోహనరెడ్డి ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేసారు. వైద్య కళాశాల నిర్మాణం కన్నా రుషికొండ లో ప్యాలస్ నిర్మాణానికి ?500 కోట్ల కేటాయించిన మీరు మెడికల్ కళాశాలల గురించి మాట్లాడే అర్హత లేదు అని పేర్కొన్నారు, రుషికొండ ని బోడి గుండు గీసి సుమారు రూ.700 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని మీ కుటుంబ సభ్యులు ఉండడానికి తగ్గట్టుగా అనువుగా నిర్మించుకున్నారని, ఆ రూ.500 కోట్లు పెడితే పాడేరు, నర్సీపట్నంలో మెడికల్ కాలేజీలు పూర్తి స్థాయి లో పూర్తయ్యేవి అని తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్య, వైద్య విద్య అయినా అది అభివృద్ధి చెందిందంటే ఒక్క తెలుగుదేశం పార్టీ హయాంలో మాత్రమే జరిగిందని, ఇప్పుడు కూటమి పాలనలోనే మెడికల్ కాలేజీలకి మహర్దశ వస్తుందని తెలిపారు. ఏ మొహం పెట్టుకుని ఉత్తరాంధ్రలో పర్యటించడానికి జగన్మోహన్ రెడ్డి వస్తున్నారని, రాష్ట్రంలో కూటమికి అత్యధిక మెజార్టీలు వచ్చిన ప్రాంతాలు ఉత్తరాంధ్ర ప్రాంతాలే అని, గత ఐదేళ్లు మీరు ఉత్తరాంధ్రను ఎలా దోచుకున్నారో, ప్రజలను ఎన్ని ఇబ్బందులు పెట్టారు ఎవ్వరు మర్చిపోలేదని తెలిపారు. ఉత్తరాంధ్ర అంటే బీసీలకు పట్టుకొమ్మ అని, అలాంటి బీసీ నాయకుల్ని అనేక అవమానాలకు గురి చేసారని, చిత్రహింసలు పాలు చేశారు ఆరోపించారు, నర్సీపట్నంలో శ్రీ అయ్యన్నపాత్రుడు గారిని, పరవాడలో శ్రీ బండారు సత్యనారాయణమూర్తి గారిని, శ్రీకాకుళం లో శ్రీ అచ్చం నాయుడు ఇలా ఈ కుటుంబాలు ఎలా హింసించారో రాష్ట్రంలో ప్రతి బీసీ లకు తెలుసు అని, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఉత్తరాంధ్రలో అడుగు పెడతారు అని ప్రశ్నించారు.

# నేడు మెప్మా "సఖి సురక్ష" కార్యక్రమం ప్రారంభం



**- యు. సి.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి ఎమ్.సత్యవేణి**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయ దిశగా ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కు అనుగుణంగా పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘం (ఎస్ హెచ్ జి) మహిళల ఆరోగ్యం, సామాజిక, ఆర్థిక శ్రేయస్సును మెరుగుపరిచేందుకు మెప్మా ఆధ్వర్యంలో నేడు ఉదయం 10:30కు బీచ్ రోడ్ లోని ఆంధ్ర యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్, సాగరిక మీటింగ్ హాల్లో "సఖి సురక్ష" కార్యక్రమాన్ని మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్. తేజ్ భరత్ లాంచనంగా ప్రారంభిస్తారని జీవీఎంసీ యు సి డి ప్రాజెక్టు డైరెక్టర్ పి ఎమ్.సత్యవేణి బుధవారం ఒక ప్రకటన తెలియజేసారు. సఖి సురక్ష కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలకు 16 రకాల వైద్య పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. స్వయం సహాయక సంఘ మహిళల యొక్క దీర్ఘకాలిక జీవనశైలి, మానసిక ఆరోగ్య స్థితిని ముందస్తుగా గుర్తించి వారి ఆరోగ్యాన్ని కాపాడేందుకు సఖి సురక్ష కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఎస్ హెచ్ జి గ్రూపులోని మహిళలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండి వారి వ్యాపార కార్యకలాపాలు చురుగ్గా నిర్వహించుటకు 35 సంవత్సరాల పైబడిన సంఘం సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు మెప్మా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. మెప్మా, జాతీయ పట్టణ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా సఖి సురక్ష కార్యక్రమం 74 మున్సిపాలిటీలలో నిర్వహిస్తుందని రాబోవు సంవత్సరానికి ఒక లక్ష మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అత్యవసర పరిస్థితిలో వారికి ప్రభుత్వం లేదా ప్రైవేటు ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని తెలిపారు. అలాగే సంఘ మహిళలకు రక్తపోటు మధుమేహం , థైరాయిడ్, కొలెస్ట్రాల్, గుండె జబ్బులు, రక్తహీనత, విటమిన్ల లోపం, ప్రోటీన్ పోషకాహార లోపం, రొమ్ము ,గర్భాశయ, నోటి క్యాన్సర్లలను ముందుగా గుర్తింపు అలాగే మానసిక సమస్యలైన ఆందోళన, ఒత్తిడి, సమస్యలకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆరోగ్య భీమా కింద ఆయుష్మాన్ భారత్ పథకం ఐదు లక్షల బీమా కవరేజ్ ఉంటుందని, అలాగే సంవత్సరానికి నాలుగు సార్లు టెలి కన్సలేషన్ సేవలు పొందవచ్చు అన్నారు. అత్యవసర పరిస్థితిలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేసే సౌకర్యం కూడా కల్పిస్తామని ఆమె తెలిపారు.

## ప్రజా సేవలో సీఐ ప్రసాద్ సేవలు ప్రశంసనీయం

**- ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ అభినందన**



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** ఎంవీపీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.ఎన్.ఎస్.వి. ప్రసాద్ ప్రజా సేవలో ఆదర్శంగా నిలుస్తున్నారని ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ అభినందించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపే అరుదైన అధికారిగా ప్రసాద్ పేరు పొందారని దేవిశ్రీ పేర్కొన్నారు. సేవే మతమని నమ్మే ఈ అధికారి పోలీసు శాఖలో ఒక స్ఫూర్తిదాయక వ్యక్తిగా నిలిచారన్నారు. ఈ సందర్భంగా ప్రజాగాయకుడు మజ్జి దేవిశ్రీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ ని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ప్రజలతో మమేకమై సేవచేసే ఇలాంటి అధికారులు సమాజానికి మేలు చేస్తారని మజ్జి దేవిశ్రీ అన్నారు.

## లారీ సప్లయర్స్, ఓనర్స్ సమస్యలను పరిష్కరించాలి!




**గాజువాక, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** లారీ సప్లయర్స్, ఓనర్స్ సమస్యలను పరిష్కరించాలని విశాఖ ట్రాన్స్పోర్ట్ సప్లయర్స్ ఎలియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశాఖ పౌర గ్రంథాలయంలో బుధవారం వీడిఎల్ఎస్ఎ ఐక్యవేదిక ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చైర్మన్ ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 40 ఏళ్లుగా విశాఖ జిల్లాలో 500 ట్రాన్స్ పోర్ట్ ఆఫీసులు, ప్రత్యక్షంగా పరోక్షంగా 15,000 మందితో జీవన ఉపాధి సాగిస్తున్నామని వెల్లడించారు. తామంతా ఒకే తాటిపై జేఏసీగా ఏర్పడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. బల్క్ మెటీరియల్స్ పై ఒక శాతం మార్జిన్ అమలు చేయాలని కోరారు. లోడింగ్ అన్ లోడింగ్ చార్జెస్ పూర్తిగా ఎత్తివేయాలని, రిసివెడ్ చార్జెస్ పూర్తిగా ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీ డిమాండ్ల పరిష్కరించే వరకు పోరాటం సాగిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆర్ భాస్కర్, కార్యదర్శి బి సూర్యప్రకాశరావు, ట్రెజరర్ వి. వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ పి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




## పగలు ఎండ.. సాయంత్రం వర్షం

**- విభిన్న వాతావరణంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**దేవరాపల్లి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** గత వారం రోజులుగా వాతావరణం లో మార్పులతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ఉదయం నుండి విపరీతమైన ఉష్ణోగ్రతలు సాయంత్రం సమయంలో వర్షాలు కురవడంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.ముఖ్యంగా రోజు పడుతున్న వర్షంతో వరి పొలాల్లో నీరు నిల్వ ఉండడంతో వరిచేను లకు తెగుళ్లు సోకటంతో రైతన్నలు కలవరపాటుకు గురవుతున్నారు.వరి పంట పొట్ట దశ మొదలవడంతో ఆశాజనకంగా ఉన్నప్పటికీ పడుతున్న వర్షాలతో రైతులు దిగాలు చెందుతున్నారు. రోడ్డు ప్రక్కల రోజువారి చిరు వ్యాపారులు కొనుగోలుదారులు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు.వాతావరణ మార్పులతో చిన్నారుల నుండి వృద్ధుల వరకు సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రైవేట్ హాస్పిటల్ చుట్టూ వైద్యం కోసంచేరుతున్నారు. రోజు పడుతున్న వర్షాలతో రైవాడ జలాశయం నిండుకుండలా మారింది అత్యధిక నీటిమట్టం 114 మీటర్లు కాగా ప్రస్తుత నీటిమట్టం 113 వద్ద నమోదయింది.జలాశయంఅధికారులు దిగువ ప్రాంతాలకు సిల్వే గేటు ద్వారా 1000 క్యూసెక్కుల. నీటిని విడుదల చేస్తున్నారు.

## పారిశుధ్య పనులపై స్పెషల్ డ్రైవ్

**రావికమతం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పారిశుధ్య పనులపై మండలంలో స్పెషల్ డ్రైవ్ చేపట్టమని డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి బుధవారం తెలిపారు. జిల్లా కలెక్టర్, డిపిఓ ఆదేశాల మేరకు మండలంలో అన్ని పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దీనిలో భాగంగా ప్రతి గ్రామంలోనూ ఉదయం 10 గంటల లోపు చెత్తను సంపద తయారీ కేంద్రానికి వెళ్లంచాలన్న ఆదేశాలు జారీ చేశామన్నారు. కొత్తకోట ఆసమ్మ బడి ఎదురుగా డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను తొలగించే పనిలో డిప్యూటీ ఎండిఓ స్వయంగా పాల్గొన్నారు. అలాగే చీమలపాడు పంచాయతీ షికాయి పాడు లో ఇంటింటికి తిరిగి చెత్తను పారిశుధ్య సిబ్బందికీ మాత్రమే అందించాలని తెలిపారు. వీటికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.



## ఎన్నాళ్లీ కష్టాలు...!



**- దేవరాపల్లి- కొత్తవలస రోడ్డులో కుంగిన వంతెన**

**- మూడు నెలలుగా తిరగని ఆర్టీసీ బస్సులు**

**- అవస్థలు పడుతున్న రెండు జిల్లాల ప్రయాణికులు**

**- వంతెన పనులు పూర్తి చేసి రవాణా సౌకర్యం కల్పించాలని ఆందోళన**

**దేవరాపల్లి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** గత మూడు నెలలుగా దేవరాపల్లి - కొత్తవలస రోడ్లో రెండు జిల్లాలకు చెందిన ప్రయాణికులు అవస్థలు వర్ణనాతీతం. ఎన్నాళ్ళని ఈ కష్టాలు అంటూ ఈ ప్రాంత ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల క్రితం కృష్ణా రాయుడుపేట జంక్షన్ వద్ద వంతెన భారీ వర్షాలు కారణంగా కుంగిపోయింది. అప్పటి నుంచి సింహాచలం, మద్దిలపాలెం డిపోలకు చెందిన 12 డి ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. ప్రస్తుతం ఆర్టీసీ బస్సులు కాలువ అవతల నుంచి రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ప్రయాణికులు పాట్లు అంతా కాదు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు, మహిళలు నడ (ర)కయాతన పడుతున్నారు. కొత్తవలస నుంచి వచ్చిన



అక్కడి నుంచి ఆనందపురం నడవాల్సిందే. దేవరాపల్లి, వేపాడ, కె. కోటపాడు నుంచి వచ్చిన వారు ఆనందపురం నుంచి కృష్ణరాయుడు పేట నడవాల్సిందే. సందట్లో సడేమియా లాగా ఆటోవాలా పండగ చేసుకుంటున్నారు. ఈ ప్రాంత ప్రయాణికులు కష్టాలు ఎప్పుడు తీరుస్తారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ప్రజా సంఘాలు కూడా ఆందోళన చేపట్టాయి. తాజాగా మంగళవారం సిపిఎం నాయకుడు డి. వెంకన్న ఆధ్వర్యంలో ప్రయాణికులతో కలిసి దేవరాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఆందోళన చేపట్టారు. ప్రజలు ఇన్ని పాట్లు పడుతున్న అటు అధికారులు ఇటు పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు స్పందించి వంతెన పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.

## డివిజను, మండల స్థాయిలో పి.జి.ఆర్.ఎస్. అర్జీలను ఆన్లైన్ నమోదు చేయాలి

**• మండల స్థాయి సమన్వయ కమిటీ ద్వారా సివిల్ తగాదాలను పరిష్కరించాలి**

**• జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, అక్టోబరు 8, మేజర్‌న్యూస్:** డివిజను, మండల స్థాయిలో కూడా ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ లో నమోదు చేసి రశీదు అందించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరు కార్యాలయ సమావేశమందిరంలో రెవిన్యూ అధికారుల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి.జి.ఆర్.ఎస్., రీసర్వే, ఎం.ఎల్.సి.సి., ఐవిఆర్ఎస్, నీటితీరువా, కోర్టుకేసులు, సివిల్ సప్లయి, స్మార్ట్ కార్డు పంపిణీ, ఆర్ఒఆర్ కోర్టు, దీపం-2 పథకం రీ పేమెంటు, ఓటరు మ్యాపింగు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు సమీక్ష నిర్వహిస్తూ ఐవిఆర్ఎస్ లో రెవిన్యూ శాఖకు సంబంధించి ప్రజలనుండి సానుకూల స్పందన వచ్చే విధంగా పనిచేయాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాలని తెలిపారు. డివిజను, మండల స్థాయిలో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్. కార్యక్రమంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేయాలని, వచ్చిన ప్రతి అర్జీని ఆన్లైన్ చేసి, రశీదు అందించాలని తెలిపారు. అర్జీదారునితో అధికారులు స్వయంగా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని, అర్జీదారుడు సంతృప్తిచెందే విధంగా అర్జీ పరిష్కారవిధానం ఉండాలన్నారు. ప్రభుత్వ భూముల సర్వే చేయాలని, ఎక్కడైనా ఆక్రమణలను గుర్తించినట్లయిన ఆక్రమణదారులకు నోటీసులు అందజేయాలన్నారు. మండల స్థాయి సమన్వయ కమిటీకి సిఫార్సుచేసిన సివిల్ కేసులను శతశాతం పరిష్కరించుటకు కృషిచేయాలని తెలిపారు. కుటుంబ సభ్యుల మద్య సివిల్ తగాదాలకు వారికి కౌన్సిలింగు నిర్వహించుటద్వారా పరిష్కారం చూపాలని తెలిపారు. నీటితీరువా వసూలు పెంచాలని, నిర్దేశించిన మొత్తాలను వసూలు చేయాలన్నారు. కోర్టు కేసులు పూర్తిచేయాలని, ప్రతి శనివారం ఆర్ ఒ ఆర్ కోర్టు నిర్వహించాలని సూచించారు. రీ సర్వేకు సంబందించి మొదటి విడత సర్వే పూర్తయిందని, రెండవ విడత సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించి పూర్తిచేయాలని, మూడవ విడతలో రీ సర్వే మొదలు పెట్టిన 30 గ్రామాలలో ప్రభుత్వ భూములను గుర్తించి హద్దులు నిర్ణయించాలని, రికార్డు శుద్ధీకరణ చేయాలని తెలిపారు. ఎ ా ం ్ సరఫరాల శాఖకు సంబంధించి రేషను షాపులు, బియ్యం బిల్లు, పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీలను తహశీల్దార్లు, సివిల సప్లయి అధికారులు తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. రేషను స్మార్ట్ కార్డులు శతశాతం పంపిణీ పూర్తిచేయాలన్నారు. దీపం పథకానికి సంబంధించి ఎవరికైనా రీపేమెంటులో సమస్య వచ్చినట్లయిన, వెంటనే పరిష్కరించి లబ్ధిదారులందరికీ డబ్బులు వారి అక్కౌంటులో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటరు లిస్టులకు సంబంధించి ఓటరు వెరిఫికేషను పూర్తి చేసిన పిదప, ప్రతి ఓటరు మ్యాపింగు చేయాలని తెలిపారు. ఫారం 6 లకు సంబంధించిన ధరఖాస్తులు పెండింగు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింటు కలెక్టరు ఎం. జాహ్నవి, జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, రెవిన్యూ డిజినల్ అధికారులు వివిరమణ, షేక్ ఆయిషా, జిల్లా సప్లయి అధికారి మూర్తి, సర్వే సహాయ సంచాలకులు గోపాలరాజ, తహశీల్దార్లు పాల్గొన్నారు.



## ఆసుపత్రిలో కనీసం లిఫ్ట్ బాగు చేయించలేని మీరు మెడికల్ కళాశాలను ఎలా నిర్మిస్తారు

**- దమ్ముంటే మెడికల్ కళాశాల జీఓ చూపించి రండీ**

**- జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర**



**నర్సీపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో కనీపం లిఫ్ట్ బాగు చేయించలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలను నిర్మిస్తున్నామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజలను మభ్యపెట్టేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి మాకవరపాలెం పర్యటనను వస్తున్నారన్నారు. జగన్ మాటలు నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు ఎవరు లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుమతులు లేకుండా నర్సీపట్నం మెడికల్ కళాశాల శంకుస్థాపన చేశారని చెప్పారు. మీకు దమ్ము ధైర్యం ఉంటే మెడికల్ కళాశాల జీఓ కాఫీ చూపించి నర్సీపట్నం అడుగు పెట్టాలని చెప్పారు. వైసీపీ పాలనతో విసుగుచెందిన ప్రజలు కేవలం 11 సీట్లు ఇచ్చి సాగనంపారన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. గత ఐదేళ్లలో తాండవ జలాశయ గేట్లు బాగు చేయలేదని ఎద్దేవా చేశారు. రూ.450 కోట్లతో ఎత్తిపోతల పథకం కింద శంకుస్థాపన చేస్తే ఒక ఇటుక బెట్టు అయినా పేర్చారా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా చౌకబారు మాటలు మానుకోవాలని, ప్రజలను మభ్యపెట్టే చర్యలు మానుకోవాలని హితవు పలికారు.




## మామిడి చెట్టు కొమ్మ పడి వ్యక్తి మృతి



**పార్వతీపురం, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణదతీలేసు పంచాయితీ పరిధిలో తీలేసు గ్రామానికిచెందిన పువ్వల సాదా రామ్ (46) బుధవారం ఉదయం సుమారు పది గంటల ప్రాంతంలో తన పొలం పని చూసుకుని తిరిగి ఇంటికి వస్తుండగా ప్రమాదవశత్తు మామిడి చెట్టు కొమ్మ ఆయన మీద పడిపోవడంతో అక్కడకక్కడే మృతి చెందాడు. మృతిచెందిన వ్యక్తికిభార్య, ముగ్గురు పిల్లలు. కుటుంబాన్ని పోషించే పెద్దదిక్కు కోల్పోవడంతో వారు కన్నీరు మున్నీరు అయ్యారు. మృతిని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## మనసాక్షితో పని చేయండి

### మెనూ ప్రకారం ఆహారం అందించాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు, చిన్నారులకు అందిస్తున్న మెనూ విషయంలో అధికారులు మనసాక్షి తో పని చెయ్యాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ఆదేశించారు. బుధవారం పాలకొండ మండలంతో పాటు సీతంపట మండలంలో ఆయన బుధవారం పర్యటించారు. పలు ప్రభుత్వ బాలుర పాఠశాల, అంగన్వాడీలు కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ షాపులు తనిఖీలు నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ బాలుర పాఠశాల ను సందర్శించి విద్యార్థుల తో ముచ్చటించారు. వంట శాల కు వెళ్లి వంటకాలు పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరుల తో మాట్లాడుతూ పేద విద్యార్థులకు అందిస్తున్న భోజనాలను సక్రమంగా అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ విషయం లో ఇబ్బందులు ఉంటే వాట్సాప్ ద్వారా పిర్యాదులు చెయ్యచ్చొన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు నెలకు 30 గుడ్లు, ఆరు లీటర్ల పాలు ఇవ్వాలన్నారు. పాలకొండలోని ఇందిరానగర్ కాలనీలో మంగళవారం రాత్రి ఆకస్మికంగా గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పాలు, గుడ్లు సరిగా ఇవ్వడం లేదని విద్యార్థులు చెప్పడంతో వార్డెన్, హెచ్ఎంలపై ఆగ్రహించారు. మళ్లీ పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమం లో ఉప విద్యాశాఖధికారి పల్రి కృష్ణ మూర్తి, ఎంఇఒ సోంబాబు తదితరులు వున్నారు.

## పర్యాటక ప్రాంతాలను పర్యాటకులు ఆకర్షించడమే లక్ష్యం

### - జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



**పార్వతీపురం, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** జిల్లాలోని ప్రతీ పర్యాటక ప్రాంతాన్ని ప్రొమోట్ చేస్తూ పర్యాటకులను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం కావాలని, ఇందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. పర్యాటక ప్రాంతాలకు సంబంధించిన వీడియోలను తయారుచేసి సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని అన్నారు. పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి సమన్వయ అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తాటిపూడి,తాడికొండ, తోణాం, దళాయివలస, మెట్టుగూడ, ఆడాలి వంటి తదితర పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేస్తూ, పర్యాటకులు వచ్చేలా చేయడమే ప్రధాన ఉద్దేశ్యం కావాలని పేర్కొన్నారు. అయితే ఆయా ప్రాంతాలకు విచ్చేసే పర్యాటకులకు ఎటువంటి ఆసౌకర్యం లేకుండా రహదారికి ఇరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేయించడం, ఫుడ్ ఇతర స్టాల్స్ ఏర్పాటు చేయడం, మౌలిక వసతుల కల్పనతో పాటు హోమ్ స్టేలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతీ పర్యాటక ప్రదేశం లోపల, వెలుపల స్టాల్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాల సమీపంలోని అందుబాటులో ఉన్న గృహాలను తీసుకొని హోమ్ స్టేలుగా మారుస్తూ, హోమ్ స్టేలకు అవసరమైన మంచాలు, స్నానపు గదులు, మరుగుదొడ్లు వంటి కనీస వసతులు ఉండేలా చూసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అధీనంలో ఉన్న షాపు లను గుర్తించి వాటిని స్వయం సహాయక సంఘ సభ్యులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపులకు కనీస అద్దెను నిర్ణయిస్తూ, బహిరంగ వేలం ద్వారా ధరను ఖరారు చేయాలని తెలిపారు. అధిక సంఖ్యలో ఎస్.హెచ్.జి మహిళలు పాల్గొనేలా ప్రచారం చేయాలని, దివ్యాంగులకు, వృద్ధులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. జలాశయాల్లో బోటింగ్ ఏర్పాట్లుచేయాలని ఇందుకు అవసరమైన అనుమతులు మంజూరుచేస్తామని కలెక్టర్ చెప్పారు. జలపాతాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్, ఇంచార్జి ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఏపీఓ ఏ.మురళీధర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం.సుధారాణి, ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు, ఏపీఎంలు పాల్గొన్నారు.

## సంక్షేమం,అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



**గరుగుబిల్లి, అక్టోబర్ 8,మేజర్ న్యూస్ :** సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయ మని ఆదిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన సాగు తోందని మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ కార్డులను బుధవారం మండల కేంద్రంలోని నిత్యవసర సరుకులు దుకాణంలో ఎంపీపీ రామారావుతో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరదాన నారాయణ స్వామి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు మద్రాపు పురుషోత్తము నాయుడు, మరదాన తవిటినాయు డు, ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి తవిటినాయుడు (రాంబాబు),రావుపల్లి సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), టీడీపీ నేతలు ఎద్ద శ్రీనివాసరావు, కురుపాం ఏ ఎం సి డైరెక్టర్ అంబటి రామకృష్ణ, మండల జనసేన పార్టీ అధ్యక్షులు బోను శివ, మండల బిజెపి అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, మండల తహసిల్దార్ పి బాల తది తరులు పంపిణీ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థను పారదర్శకంగా ఉండాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.పౌరసర ఫరాల వ్యవస్థలో పారదర్శకంగా ఉండేందుకు క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేయడం జరిగిందని ఎంపీపీ రామారావు తెలిపారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరదాన నారాయణస్వామి మాట్లా డుతూ రేషన్ కార్డుల వినియోగదా రులకు మెరుగైన సేవలు అందించ డమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.ప్రజా సంక్షే మమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పనిచేయడం జరుగు తుందని పేర్కొన్నారు.రాష్ట్ర తెలుగు దేశం పార్టీ నాయకులు మద్రాపు పురుషోత్తము నాయుడు, మరదాన తవిటి నాయుడు, ప్రభుత్వ నాటక రంగ అకాడమీ డైరెక్టర్ అంబటి రాంబాబులు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పగడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరుగు తుందన్నారు.సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఆదిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన సాగుతుందని పేర్కొన్నారు.ఈకార్య క్రమంలో రావుపల్లి గ్రామ పంచాయ తీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), బోను చంద్రశేఖరరావు, మూడడ్ల అప్పారావు , చింతల మల్లి నాయుడు, బొంగు కోటేశ్వరరావు, బోను సురేష్, బాణాల సురేష్, తది తరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు న్యాయ పరమైన చట్టాలుపై అవగాహన ఉండాలి

- ఆదివాసీ లకు చట్టాలకు దూరం కాదు - ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆదివాసీ లకు కచ్చితంగా అందితీరాలి
- స్థానిక జిల్లా న్యాయ సేవాధికార సంస్థ



**సీతంపేట అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా గౌరవ జునైద్ అహ్మద్ మౌలానా,చైర్మెన్,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి వారి సూచనలు మేరకు శ్రీ కె. హరిబాబు, సెక్రెటరీ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు స్థానిక దేవనపురం, సీతంపేట గ్రామస్తులకు అందరికీ న్యాయం చేయడానికి న్యాయపరమైన అన్ని హక్కులు గురించి బుధవారం అవగాహన కల్పించారు.అలాగే నల్సా (సంవాద్ - అట్టడుగు వర్గాలకు చెందిన, దుర్బల ఆదివాసీలు మరియు నోటిఫైడ్/సంచార తెగలకు న్యాయం పొందే అవకాశాన్ని బలోపేతం చేయడం) పథకం, 2025, బాల్య వివాహాలు-చిన్నవయసులోనే గర్భాదారం అంశాలపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.బాల్య వివాహాలు వలన బాలికలు జరిగే అనర్థాలు, సమస్యలను గూర్చి వివరించారు. బాల్య వివాహం చేయించే ప్రతి ఒక్కరికి శిక్ష తప్పదు. పిల్లల పట్ల ఎక్కువ సమయం తల్లి తండ్రులు కేటాయించడం వలన పిల్లల కు తల్లి తండ్రులు కు అవినాభావ సంబంధం కలిగి పిల్లలు చేరువ లో ఉంటారని సూచన ఇచ్చారు. చిన్నతనంలోనే పెళ్లి చేసి పిల్లల యొక్క బంగారు భవిష్యత్ ను పాడు చేయించకండి అని చెప్తూ బాల్య వివాహాల వ్యతిరేకిస్తూ బాల్య వివాహాలు కి వ్యతిరేకిస్తూ ఇకముందు చేయబోమని అచట గల ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. పెళ్లి చేసుకున్న తర్వాత వారు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించి పుట్టబోయే పిల్లల పరిస్థితి, దీని ద్వారా వచ్చే సమస్యల గురించి కూడా తెలిపారు. అలాగే బాల బాలికలకు అవసరమగు చట్టాలు గురించి కూడా వివరించారు. న్యాయపరంగా ఇటువంటి సమస్యలు కి అయినా 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను చేసినట్లయినా లేక స్థానిక జిల్లా కోర్టు భవనంలో గల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించమని సూచన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సబ్ ఇన్స్పెక్టర్ వై అమ్మన్ రావు, డిప్యూటీ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్ ఎం ఆనంద,బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

## పుల్లటి మజ్జిగతో కాయ గింజ తెగుళ్ల నివారణ



**బాడంగి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** మండలంలోని వీరసాగరం యూనిట్ కోడూరు గ్రామంలో బుధవారం వ్యవసాయ సిబ్బంది ఎల్ టు వై.సత్యనారాయణ ఆధ్వర్యంలో రైతులు అప్పలరాజు, లక్ష్మి లు తో కలిసి సామూహికంగా 20 లీటర్ల పుల్లటి మజ్జిగ తయారు చేసారు ఈ మజ్జిగను ఐదు రోజులపాటు పులియనివ్వాలి. అనంతరం 100 లీటర్ల నీటిలో 6 లీటర్ల పుల్లటి మజ్జిగను కలిపి వరి పొలాలలో పిచికారీ చేయాలని సత్యనారాయణ తెలిపారుఈ పిచికారీ వలన బూజు తెగుళ్లను, కాయ గింజ తెగుళ్లను సమర్ధవంతంగా నివారించవచ్చని, అలాగే పంట దిగుబడి పెరుగుదలకు దోహదం చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా శ్రామిక సమాఖ్య సభ్యులు, ఐసిఆర్పి ఎం.సుభద్ర పాల్గొన్నారు.

### బాడంగి మండలంలో వికలాంగులు

## పింఛన్లు పునఃవెరిఫికేషన్



**బాడంగి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** వికలాంగుల పెన్షన్‌లకు సంబంధించిన పునఃవెరిఫికేషన్ కార్యక్రమం అక్టోబర్ 10న నిర్వహించ బడుతుందని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ మొత్తం 276 మంది లబ్ధిదారుల్లో 105 మందికి నోటీసులు జారీ చేశారు. వీరిలో లోకోమోటర్ 41, విజువల్ 30, హియరింగ్ 30, మెంటల్ రిటార్డేషన్ 3, మెంటల్ ఇల్లెనెస్ 1 మంది ఉన్నారు. సంబంధిత లబ్ధిదారులు రాజాం, చీపురుపల్లి, గజపతినగరం, శృంగవరపుకోట, విజయనగరం ఆసుపత్రులకు హాజరుకావాల్సి ఉంటుంది. ఈ నోటీసులను మండల అభివృద్ధి అధికారి ఎస్. రామకృష్ణ ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసిస్టెంట్ల ద్వారా పంపిణీ చేశారు మిగలవారికి కూడా రెండు మూడు రోజుల్లో హాజరు అవ్వవలసిన తేదీలు తెలియపరచడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు.

### ఆడబిడ్డను కాపాడుకుందాం.. మండల స్థాయి పోటీలు-ఫలితాలు



**రామభద్రపురం మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు "ఆడబిడ్డను కాపాడుకుందాం" అనే శీర్షిక పైన మండల స్థాయి వ్యాసరచన చిత్రలేఖన పోటీలు నిర్వహించడం జరిగిందని, మండల విద్యాశాఖ అధికారి 2 ఆర్. పెంటయ్య తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి గోపాల నాయుడు గారు విద్యార్థులందరూ ఇలాంటి పోటీల్లో పాల్గొవాలని పిల్లను ఉద్దేశించి వారికి సూచనలు చేశారు. మండల స్థాయి నిర్వహణను సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు కె దాలినాయుడు చేపట్టారు. ఈ పోటీలలో ప్రథమస్థానంలోగెలుపొందిన వారు రేపు అనగా 09.10.2025వ.తేదీన ప్రభుత్వ సంస్కృత ఉన్నత పాఠశాల-విజయనగరానికి ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ఎంఈఓ 1 శ్రీ ఏ. తిరుమల ప్రసాద్ తెలిపారు. వివిధ పాఠశాలల నుంచి విచ్చేసిన విద్యార్థులను అభినందించారు.

# కొల్లా యవలసలో ప్రారంభమైన రీ సర్వే కార్యక్రమం



**పూసపాటిరేగ, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** పేదలకు చెందిన ప్రభుత్వ భూములు అన్ని బడా బాబులు చేతుల్లోకి మారిపోవడంతో కొల్లాయివలస రెవిన్యూ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను రి సర్వేకు మరోసారి శ్రీకారం చుట్టారు. ఈ గ్రామ పరిధిలో ఉన్న సింహభాగం భూములన్ని ప్రభుత్వ భూములుగా ఉండేవి. వాటిని అప్పటి వీఆర్వో ఆ భూముల పై ఆధిపత్యం చాలా ఇస్తూ బడా బాబుల చేతుల్లోకి మార్చేశారు. దీనితో పేదలకు చెందిన భూములు వారి పేర్ల లేకపోవడంతో నిత్యం రెవెన్యూ సంస్థలు తలెత్తేవి. పలువురు నిరుపేదలు తమ భూములు తమ పేర లేవంటూ గ్రీవెన్స్ లో పలు ఫిర్యాదులు కూడా చేశారు. దీనితో రెవిన్యూ శాఖ కమిషనర్ స్పందించి చెందిన ప్రభుత్వ భూములపై మరోసారి శ్రీ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలంటూ సర్వే విభాగానికి ఆదేశించారు. దీనితో ముందుగా కొల్లాయి వలస రెవిన్యూ గ్రామ సభను నిర్వహించి అనంతరం ప్రభుత్వ భూములు, కొండ పోరంబోకు భూములపై రీ సర్వే కార్యక్రమాన్ని మండల సర్వేయర్ గణపతి రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వే బృందం ఈ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శ్రీకారం చుట్టింది. పేదలు తమకు చెందిన భూములు తమకు దక్కుతాయని ఆశిస్తుండగా పేదల భూములు బడా బాబులు చేతుల్లోకి వెల్లిపోయిన వారు మాత్రం వాటిని కాపాడుకునేందుకు తాపత్రయపడం గమనార్హం.

## 8, 9, 10 విద్యార్థులకు వ్యాస రచన పోటీలు : బహుమతి ప్రదానం ఎంఇఓ చంద్ర శేఖర్



**మెరకముడిదాం, అక్టోబరు 8 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలం లోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలకు, కేజీబీవి, ఏపీ మోడల్ స్కూల్ లో చదువుకొనే 8, 9,10 తరగతుల విద్యార్థులకు మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో" ఆడపిల్లను కాపాడుకుందాం "అనే అంశంపై మండల స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు లను ఎంఇఓ చంద్ర శేఖర్ ఆద్వర్యంలో నిర్వహించారు. వ్యాసరచనలో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని ఆర్.లిఖిత ప్రథమస్థానం లోనూ, మెరకముడి దాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10 వ తరగతి విద్యార్థిని ఎల్. రూపావతి, ద్వితీయ స్థానములోనూ, గోపన్న వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.రాజ్యలక్ష్మి, తృతీయ స్థానములోనూ నిలిచారని మండల విద్యా శాఖాధికారి 1 ఎం.చంద్ర శేఖర్ తెలిపారు. అదేవిధంగా చిత్రలేఖనం పోటీలో బిల్లలవలస పాఠశాల లో 10 వ తరగతి చదువుకున్న బి.మణిప్రియ ప్రథమ స్థానంలోనూ, మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10 వ తరగతి విద్యార్థిని ఎ.. లిఖిత ద్వితీయ స్థానములోనూ, ఇప్పలవలస పాఠశాలల్లో 7 వ తరగతి చదువుతున్న ఎం. వాసు, తృతీయ స్థానం లోనూ నిలిచారని ఎంఇఓ చంద్ర శేఖర్ అన్నారు. వక్తృత్వం పోటీలోఏపి మోడల్ స్కూల్ కు చెందిన డి .వెంకటేష్, ప్రథమ స్థానం లో కె.అరుణ, గోపన్నవలస పాఠశాలకు చెందిన విద్యార్థిని ద్వితీయ స్థానంలోనూ, మెరక ముడిదాం పాఠశాలకు చెందిన యు. మీనాక్షి తృతీయ బహుమతులు గెలుపొందిరి. విజేతలు అందరికీ బహుమతులు ప్రధానం చేయడమైనది. ఈ కార్యక్రమం లోఎంఇఓ చంద్ర శేఖర్ తో పాటు మెరక ముడిదాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతిరావు పాల్గొన్నారు.

# చలో మెడికల్ కాలేజీ ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్న ఎంపీపీ గేదెల



**లక్కవరపు కోట, అక్టోబర్ 8 (మేజర్ న్యూస్) :** మాజీ సీఎం వైసీపీ పార్టీ అధినేత వై ఎస్ జగన్ అనకాపల్లి జిల్లా నర్సీపట్నం లోని మెడికల్ కాలేజీ పరిశీలన లో భాగంగా గురువారం తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమం రూట్ క్లియరెన్స్ ఇతర ఏర్పాట్లు పరిశీలనలో భాగంగా మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీను వాసరావు మాజీ వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబులు పాల్గొన్నారు వీరితో పాటు ఎల్ కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎల్ కోట లో ఎంపీపీ విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు చివరి ఏడాదిలోవై ఎస్ జగన్ చొరవతో ఏపీ కి కేంద్రము 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే వాటిని అనంతరం అధికారం లోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభుత్వం ప్రవేట్ పరం చేసే లా చర్యలు తీసుకుంటుంది అని కొన్ని కళాశాలల నిర్మాణంలో లోపాలు ఉన్నాయని ఎందరో పేద మధ్య తరగతి విద్యార్థులను బావి డాక్టర్స్‌గా తయారు చేసేందుకు అవకాశం వస్తే ఆ అవకాశంను నేటి కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేయకుండా ప్రవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టేందుకు చేస్తున్న ప్రయత్నంను అడ్డుకునే ఉద్దేశ్యంతో వై ఎస్ జగన్ ఈ చలో మెడికల్ కాలేజీ కార్యక్రమం తల పెట్టారు అని ముందుగా నర్సీపట్నం నుంచి ఈ కార్యక్రమం మొదలు అవుతుంది అని ఎల్ కోట మండలం నుంచి ఈ కార్యక్రమం లోవైసీపీ నాయకులు పాల్గొనాలి అని ఎంపీపీ పిలుపు నిచ్చారు.

## పంట కొత్త ప్రయోగాలు పై సిబ్బందికి శిక్షణ : వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి



**బొబ్బిలి, అక్టోబర్ 08: మేజర్ న్యూస్ :** పంట కొత్త ప్రయోగాలుపై సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బందికి పంట కొత్త ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పంట కాలములో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ పథకం అమలు చేయుటకు ప్రధానమైన పద్ధతి పంట కొత్త ప్రయోగాలు ఈ పంట కొత్త ప్రయోగాలు ఏ విధంగా చేయాలని విషయంపై మండల తాసిల్దార్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది. వీటిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా ఈ పంట కొత్త ప్రయోగాలు చేసి దిగుబడిన అంచనా వేయుటలో ప్రధాన భూమిక వహించాలని కోరడమైనది. అదే విధంగా ఈ పంట కాలానికి సంబంధించిన పంట నమోదు కార్యక్రమం కూడా ప్రతి ల్యాండ్ పార్సెల్స్ ను కవర్ చేస్తూ శతశాతం పంట నమోదు పూర్తి చేయాలని ఆదేశించడం జరిగినది.

# ప్రపంచ అంతరిక్ష వారోత్సవం-2025లో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన





**బొబ్బిలి, అక్టోబర్08: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పట్టణం, రాజా ఆర్. ఎస్. ఆర్. కే. రంగారావు కళాశాలలో బుధవారం నిర్వహించిన ప్రపంచ అంతరిక్ష వారోత్సవం-2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ శాసనసభ్యులు ఆర్. వి. ఎస్. కే. కే.రంగారావు (బేబీ నాయన) పాల్గొన్నారు. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (ఎస్.డి.ఎస్.సీ - షార్) వారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే శ్రీ బేబీనాయన మాట్లాడుతూ, బొబ్బిలి ప్రాంతపు చారిత్రక మరియు ప్రాధాన్యత గురించి ప్రస్తావిస్తూ, అంతరిక్ష శాస్త్రం మరియు సాంకేతికత యొక్క ప్రాముఖ్యతను గురించి వివరించారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) విజయాలను, ఆపరేషన్ సింధూర్ లో ఇస్రో చేసిన సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ అంతరిక్ష వారం నిర్వాహక కమిటీ చైర్మన్ టి.కృష్ణ , ఎస్.డి.ఎస్.సీ-షార్ కంట్రోలర్&డిప్యూటీ డైరెక్టర్ జి.రమేష్, డబ్ల్యు.ఎస్.డబ్ల్యు-2025 సభ్య కార్యదర్శి ప్రదీప్ నాయక్, కళాశాల జాయింట్ సెక్రటరీ రావు బదరీ, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ మహా కార్యక్రమం



**బొబ్బిలి, అక్టోబర్ 08: మేజర్ న్యూస్ :** పట్టణం లోని శివాలయం వీధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో బుధవారం పోషన్ మహా కార్యక్రమం నిర్వహించారు. సెకండ్ సెక్టార్ పోసన్ మహా కార్యక్రమం లో ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి జాగాన విజయలక్ష్మి మాట్లాడుతూ గర్భిణీ నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరాల వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు పాటించవలసిన విధి విధానాల గురించి చెప్పటమైనది. ఈ కార్యక్రమనకు 9వ వార్డు తెలుగుదేశం నెంబర్ కే త్రినాథ్, ఏ వెంకటరమణ ఎం.ఎస్.కె రాధా. సెక్టార్ సూపర్వైజర్ రమా కుమారి, మహిళా పోలీసు రాదా, అంగన్వాడీ టీచర్స్ కామేశ్వరి, సునీత, రోజా,మొదలగువారు తల్లులు పాల్గొన్నారు.

# మీ కళ్ళను మీరే ప్రేమించండి : డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు




**తెర్లాం, అక్టోబరు 8 మేజర్ న్యూస్ :** మీ కళ్ళను మీరే ప్రేమించండి. అన్నిటికన్నా నేత్రం ముఖ్యమని ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ శెట్టి శ్రీనివాసరావు పిలుపు ఇచ్చారు. బుధవారం పెరు మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో జరిగిన ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్ళు ఆత్మకు కిటికీలు అని అన్నారు. దృష్టి మనిషికి ఒక వరమన్నారు. అందుకు కళ్ళను కాపాడుకోవాలని దృష్టి పాత్ర ప్రధానం అన్నారు. కళ్ళు దృష్టి మరి భావ వ్యక్తీకరణ కు అర్థం పెట్టే గొప్ప జ్ఞా నేంద్రియం అని స్పష్టమైన దృష్టితో ప్రపంచం అద్భుతంగా వీక్షిస్తున్నది. కళ్ళు జీవిత సౌందర్యానికి ద్వారాలుగా అభివర్ణించారు. కంటి చూపే జ్ఞానానికి ఆనంద దాయకం రంగు రంగుల రమ్యత ప్రకృతి సౌందర్యం ఇవన్నీ మనకు అనుభూతిని చేయించేది కంటి దృష్టి అని తెలిపారు. కార్య క్రమంలో ఆయన తో పాటు ఆప్తమాలిక్ ఎస్. వసంత రావు కంటి రోగులకు తనిఖీలు నిర్వహించారు. శస్త్ర చికిత్సలు కు ఎంపికైన వారిని విజయనగరం పుష్ప గిరి ఆసుపత్రికి తరలించి అక్కడ ఆపరేషన్లు కు ఏర్పాటు చేశారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు ప్రభావతి జాగృతి చారిటబుల్ ట్రస్టు స యుంక్త ఆధ్వర్యంలో 26వ ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా కార్య క్రమం నిర్వహించగా సి.హెచ్.ఓ వైద్య సిబ్బంది రోగులు పాల్గొన్నారు.

# పంట కొత్త ప్రయోగాలుపై సిబ్బందికి శిక్షణ

లక్కవరపు కోట, అక్టోబర్ 08) : పంట కొత్త ప్రయోగాలు పై సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏడి డాక్టర్ హరి కృష్ణ తెలిపారు. రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ సిబ్బందికి పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం ఎల్ కోట ఆర్ బి కె కేంద్రం లో బుధవారం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పంట కాలములో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఇన్సూరెన్స్ పథకం అమలు చేయుటకు ప్రధానమైన పద్ధతి పంట కోత ప్రయోగాలు ఈ పంట కోత ప్రయోగాలు ఏ విధంగా చేయాలనే విషయంప అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ కృష్ణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినది. వీటిలో ఎటువంటి తప్పిదాలు లేకుండా పంట కోత ప్రయోగాలు చేసి దిగుబడిని అంచనా వేయుటలో ప్రధాన భూమిక వహించాలని కోరడమైనది. దీని వలన మండలం లో ఎంత భూమి సాగు చేస్తే ఎంత దిగుబడి వచ్చింది అలాగే జిల్లాలో ఇలా రాష్ట్ర ములోని పంట దిగుబడి ఎంత జనాభా నిష్పత్తి లో ఈ పంట ఎంత మందికి సరి పోతుంది చాలక పోతే ఎంత ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవాలి అనే నిర్దిష్ట అంచనా ప్రభుత్వం కి పంట కోత ప్రయోగం ద్వారా వస్తుంది అని అయన తెలిపారు ముఖ్య అతిథిగా ఏ డి ఏ పాల్గొని పలు విషయాలు మాట్లాడారు ఆగష్టు 31 లోపు ఇన్సూరెన్స్ చేసుకున్న ప్రతి ఒక్కరికి పంట నష్టం జరిగితే ప్రభుత్వం ఈ పంట కోత ప్రయోగం ఆధారంగా నష్ట పరిహారం లెక్కించి అందిస్తుంది అని ఏ డి ఏ తెలిపారు అదే విధంగా ఈ పంట కాలానికి సంబంధించిన పంట నమోదు కార్యక్రమం కూడా ప్రతి ల్యాండ్ పార్సెల్స్ ను కవర్ చేస్తూ శతశాతం పంట నమోదు పూర్తి చేయాలని సూచనలు చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో హార్టీ కల్చర్ అధికారిని ఆర్ బి కె సిబ్బంది పాల్గొన్నారు




## గ్రామ పంచాయతీల ఆదాయ వనరులు మెరుగుపరుచుకోవాలి

– ఎంపీడీవో రాజేంద్రప్రసాద్



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీల అభివృద్ధి కొరకు ఆదాయ వనరులను మెరుగుపరచుకోవాలని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ తో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఈయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో సర్పంచ్, అధ్యక్షతన కార్యదర్శులు, సిబ్బంది బాధ్యత నిర్వహిస్తూ, అభివృద్ధి కొరకు, గ్రామపంచాయతీ పరిధిలో ఆదాయ వనరులను ఏ విధంగా మెరుగుపరచుకోవాలో అన్న అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పలువురు ట్రైనీలు, పాల్గొన్నారు.

# క్రీడల్లో కొట్టక్కి విద్యార్థుల ప్రతిభ



**రామభద్రపురం, అక్టోబరు 8 (మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని కొట్టక్కి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు క్రీడల్లో విజేతలుగా నిలిచారు. ఈ నెల 4,5వ తేదీల్లో అల్లూరి సీతారామా రాజు జిల్లా కేడీ. పేటలో 12వ సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో బాలికలు రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచారు. సామిరెడ్డి వర్షిణి, కుమిలి మౌనిక, బత్తుల త్రిలోచనా షీల్డు, మెడల్స్ సాధించారు. వీరిని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.శ్రీనివాసరావు, విద్యా కమిటీ చైర్మన్ వీరంనాయుడు, ఉపాధ్యాయులు అభినందించారు.

## గ్రామాల్లో సంపద వనరులను సృష్టించి అభివృద్ధికి తోడ్పడాలి




**చీపురుపల్లి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో సంపద వనరుల సృష్టికి ప్రయత్నిస్తు తద్వారా గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ కోరారు. జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం, జెడ్పి సీఈఓ ఆదేశాల మేరకు ఈనెల 7, 8 తేదీలలో మండలంలోని సర్పంచ్ లకు, పంచాయితి కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు రెండు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిసాయి. శిక్షణ తరగతుల ముగింపు సందర్భంగా ఏవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ శిక్షణ తరగతులలో ఆర్జీఎస్ఏ కార్యాచరణ ప్రణాళిక, ఓన్ సోర్స్ రెవెన్యూ-2025-26 సంవత్సరాలకు సంబంధించి శిక్షణను అందజేశారు. ఈ శిక్షణలో స్వంత ఆదాయ వనరుల పరిచయం పన్ను, పన్నేతర ఆదాయ వనరులు శిక్షణాసామగ్రి, స్వంత ఆదాయం పెంపుదలకు వ్యూహాలు వివరించారు. పన్నువసూళ్ళ కోసం సమాజంలో వ్యక్తిగత ప్రవర్తన నియమావళిని వివరించారు. అదేవిధంగా గ్రామఅభివృద్ధికి స్వంత ఆదాయ వనరుల వినియోగం, వినూత్నప్రాజెక్టుల ఏర్పాటుకు నిధుల సమీకరణ మార్గాలు, గ్రామ పంచాయతీల స్థిరమైన వనరుల సృష్టి కోసం ఆదాయ అంచనా ప్రణాళిక, స్వంత ఆదాయ వనరుల సృష్టికి విశ్లేషణ జరిపారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనలో ప్రాజెక్టు నిర్వహణ నైపుణ్యాల ప్రాముఖ్యత తదితర అంశాలపై శిక్షణాకార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి శిక్షకులుగా ఎంపీడీఓ ఐ.సురేష్, డిప్యూటీ ఎంపీడీఓ టీ ప్రవీణ్ కుమార్లు వ్యవహరించారు.

## న్యాయపరమైన రక్షణ.. కల్పించాలి సంరక్షణ

**– భోగాపురం సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించిన ఎస్పీ దామోదర్**



**భోగాపురం, అక్టోబర్ 8: మేజర్ న్యూస్ :** ప్రజలకు న్యాయపరమైన భద్రత కల్పించే దిశగా మన నిర్ణయాలు ఉండాలని, అప్పుడే మన వ్యవస్థకు మంచి గుర్తింపు వస్తుందని జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ అన్నారు. బుధవారం సాయంత్రం భోగాపురం సర్కిల్ కార్యాలయాన్ని ఎస్పీ ఆకస్మిక సందర్శన చేశారు. 112 నెంబర్ పనిచేసే విధానాన్ని నేరుగా స్టేషన్ నుండే పరిశీలించారు. విజయవాడ డిజి కార్యాలయం నుండి విజయనగరం కంట్రోల్ రూమ్ కి ఫిర్యాదు రావడం, అక్కడ నుండి ఏదైతే లిమిట్స్ ఉందో సమస్యను వారికి తెలియజేసే సమయాన్ని పరిశీలించారు. స్టేషన్ పరిసర ప్రాంతాలన్నీ పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా ఉండాలని ఫిర్యాదులకు వచ్చే ప్రతి ఒక్కరిని గౌరవప్రదంగా వారిని ఆహ్వానించి ఫిర్యాదులు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా యువత చెడు మార్గంలో, చెడు వ్యసనాల బారిన పడకుండా వారిలో అవగాహన కల్పించే కార్యక్రమాలతో పాటు ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ కె. దుర్గాప్రసాద్, ఎస్సై సూర్యకుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## సిజెఐపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**చీపురుపల్లి అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టులో సీ జె ఐ బి ఆర్ గవాయి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గల అంబేద్కర్ విగ్రహానికి బుధవారం వారు పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ దాడిని యావత్ న్యాయస్థానాల పైన జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. ఇది రాజ్యాంగంపై జరిగిన కుట్రగా అనగారిన వర్గాలు ఎంతటి స్థాయిలో ఉన్నా మనుధర్మ వాదులకు ఈర్ష్య గానే ఉంటుందని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. క్షమించరాని నేరం చేసిన వారిని కఠినంగా శిక్షిస్తేనే మరో తప్పు జరగకుండా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత సంఘాల నాయకులు గంటాన అప్పారావు, టీ సంజీవి, బి సూర్యనారాయణ, రేగిడి రాము, బూర రాము, ఎందవ పోలయ్య, బోడసింగి అప్పలనాయుడు, యు.రాము, దన్నాన రవి, ఎం.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వస్త్రదానం



**రామభద్రపురం, అక్టోబరు 8 (మేజర్.న్యూస్) :** మండలంలోని ఆరికతోట గ్రామానికి చెందిన దివంగత ఉపాధ్యాయుడు చిట్టూరు గాంధీ జ్ఞాపకార్థం వారి కుమారుడు చిట్టూరి శ్రీనివాసరావు బుధవారం వస్త్రదానం చేశారు. జగన్నాధపురం గ్రామానికి చెందిన పలువురికి చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే అరికతోట పంచాయతీ కార్యాలయం వద్ద సొంత డబ్బులతో బెం చీలు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు కుబిరెడ్డి కూర్మారావు పాల్గొన్నారు.

# దివిస్ విరాళం.. పాఠశాలకు సోపానం

**భోగాపురం, అక్టోబర్ 8: మేజర్ న్యూస్ :** విద్యావ్యవస్థ మరింత మెరుగుపడాలనే ఆలోచనతో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ బడులు కూడా ఉండాలని తగరపువలస దివిస్ పరిశ్రమ ముందుకొచ్చింది. మండలంలోని మహారాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 1.75లక్షల విలువైన బోధనా పరికరాలను అందజేసింది. గణిత, సామాన్య, సాంఘిక శాస్త్రానికి సంబంధించి పలు విలువైన పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని చల్లప్రోలు పద్మావతి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును గుర్తెరిగి సహాయపడాలని మనస్సుతో వచ్చిన పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని కలుగజేసేలా ఈ పరికరాలు ఉపయోగపడతాయని దివిస్ సంస్థ నిర్వాహకులు సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో




ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బలిజిపేట మండల ప్రజలారా..
## మీకు మీరే సాటి.. మీకు ఎవరూ లేరు పోటీ...



**బలిజిపేట, అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** మండల అంటేనే తెలుగుదేశం కోట అని, ఇక్కడ పుట్టి పెరిగిన ప్రతి నాయకుడు తెలుగుదేశం పార్టీ నుంచే బయటకు వెళ్లారని, నేను ఒకటే చెబుతున్నాను.. బలిజిపేట మండల ప్రజలారా మీకు మీరే సాటి.. మీకు ఎవరూ లేరు పోటీ అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. బలిజిపేట మండల కేంద్రంలో పలగర పిఏసిఎస్ నూతన అధ్యక్ష, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున హాజరయ్యారు. ముందుగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ మేరకు నూతన చైర్మన్ గా శంబాన రఘు(పలగర ), డైరెక్టర్లుగా శంబంగి కృష్ణవేణి (పెద పెంకి), పాలూరు సత్యం నాయుడు (బర్లి) పాలకవర్గంతో ప్రమాణ స్వీకారాన్ని చేయించారు. ఈ సందర్భంగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఈ మండలానికి ఏం జరిగిందో ఈ ప్రాంత ప్రజలందరికీ, నాయకులకు, కార్యకర్తలకు తెలుసని, అభివృద్ధి పూర్తి స్థాయిలో కుంటు పడిందన్నారు. ఈ మండలంలో రోడ్లను పట్టించుకోకుండా గాలికి వదిలేసారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లను నిర్మించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడైతే అధికారంలోకి వచ్చిందో అప్పుడే గ్రామాలకు బీటీ రోడ్లు, గ్రామాల్లో సిసి రోడ్లు, సీసీ కాలువలు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు పెన్షన్ మొదలుకొని తల్లికి వందనం నుంచి ప్రతి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందని అన్నారు. మన కూటమి ప్రభుత్వ హయాంలో చెప్పింది ఇచ్చాం.. చెప్పలేనివి కూడా ఇచ్చామని మరోసారి మీకు గుర్తు చేస్తున్నామని అన్నారు. మన రాష్ట్రానికి ఉదయించే సూర్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రక్షణ కోసంలా నిలబడే అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. బలిజిపేట మండలంలో ఉన్న పీఏసీఎస్ లను గత ఎమ్మెల్యే వాళ్ళింట్లో బ్యాంకులలా వాడుకొని పూర్తిస్థాయిలో నిర్వీర్యం చేశారని, ప్రభుత్వ స్థలాలను, భూములను కబ్జా చేయడంలో సిద్ధహస్తులయ్యారని ఆరోపించారు. గత ప్రభుత్వములా కాకుండా మన కూటమి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ప్రతి సాగునీటి ప్రాజెక్టును బాగు చేసి పూర్తి స్థాయిలో సాగునీరు అందించి ఈస్ట్, వెస్ట్ తరహాలో పంటలు పండే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. ఆ విధంగా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తుందన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి పిఎసిఎస్ చైర్మన్‌కు పూర్తిస్థాయి అధికారాలు జారీ చేయడం జరుగుతుందని, రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాలకవర్గం కృషి చేయాలని అన్నారు. శవ రాజకీయాలు చేసే వైసిపి పార్టీని, ప్రజలను మోసం చేసే వైసిపి పార్టీని తరిమికొట్టాలని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి మన సత్తా ఏంటో చూపించాలని ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే విజయచంద్ర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారిపై ఏర్పడిన గోతులు పూడ్చివేత



**సీతానగరం అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న భోగిలి సీతానగరం మధ్య జాతీయ రహదారిపై ఏర్పడిన గోతులను ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేపట్టారు. దీంతో వానచోదకులు కొంతవరకు ఊపిరి పీల్చుకోవడానికి అవకాశం కలిగినట్లు అయింది.

## అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే

**పలగ రా పిఎసిఎస్ నూతన కార్యవర్గం**
**ప్రమాణస్వీకారంలో డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున**





**బలిజిపేట, అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందంటే అది కేవలం కూటమి ప్రభుత్వం వల్లేనని విజయనగరం జిల్లా డీసీజీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. బలిజిపేట మండలం పలగర పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అప్పట్లో ముఖ్యమంత్రి అయిన తొలిరోజే అతి తక్కువ ఉన్న పెన్షన్ ను వేయి రూపాయలు చేశారని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెనువెంటనే 4000, 6000 పెంచడం అభినందనీయమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రంలో పరిపాలనలో కొనసాగుతుందంటే అది కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు అని అన్నారు. పిఎసిఎస్ నూతన పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయిపై దాడి చేసిన న్యాయవాదిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

## సిఐటియు ప్రజా సంఘాలు నిరసన



**సీతానగరం అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయిపై కి బూటు విసరడాన్ని సిఐటియు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని నిరసనలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు అన్నారు ఈ మేరకు సీతానగరం మండలం కేంద్రం లో జరిగిన ప్రజా సంఘాలు నిరసనలో పాల్గొని మాట్లాడుతూ బహిరంగంగా కోర్టు గదిలో సీజేఐ గవాయిపై ఇలా బూటు విసరడం అత్యంత దిగ్భ్రాంతిని కలిగించేలా ఉందని దేశంలో బిజెపి ముఖ్యమంత్రులు, మంత్రులు, నేతలు ప్రజల మధ్య కులచిచ్చును పెంచుతున్నారని, మతోన్మాద వ్యాఖ్యలు నిరంతరం చేస్తున్న ఎలాంటి చర్యలు లేవని, నేడు అలాంటి ఘటనలే జడ్జి గారిపై బూటు వేసే అంత ధైర్యాన్ని కూడా తెచ్చాయని విమర్శించారు. సంఘ సిద్ధాంతాన్ని కనుకూలంగా లేని ఏ అభిప్రాయం అయినా ఆమోదించడానికి సంఘ పరివార్ ఇష్టంగా ఉండదని, వారి అసహనం ఇలాంటి చర్యల ద్వారా కనిపిస్తుందని సిజెఐ గవాయి కు తగిన రక్షణ వెంటనే కల్పించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. దేశంలో భావ ప్రకటన స్వేచ్ఛకు, అసంతృప్తి తెలియజేసే హక్కుకు, రక్షణ లేకపోతే అట్టడుగు వర్గాల గొంతు నొక్కేయడమే అవుతుందని ,అలాంటప్పుడు రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులకు విలువ ఉండదని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజలంతా, మేధావులంతా ఇలాంటి ఘటనాలను ఖండిస్తూనే, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈ కార్యక్రమంలోప్రజాసంఘాల నాయుకులు రెడ్డి ఈశ్వరరావు,గవర వెంకటరమణ, ఆర్, రాము, జె, గౌరి, సిహెచ్, పోలీస్, ఆర్, సింహాచలం, పి.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# క్లాప్ మిత్రాలకు బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోండి



**సీతానగరం అక్టోబర్ 8 మేజర్ న్యూస్ :** మండలంలో గ్రీన్ అంబాసిడర్ల నాయకులు జలుమూరు గౌరీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, సిఐటియు మండల కార్యదర్శి గవర వెంకటరమణ మాట్లాడుతూ 2016 లో కేంద్ర ప్రభుత్వం పల్లెల్లో పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా గ్రీన్ అంబాసిడర్లను నియమించింది, ఈ పథకం ప్రారంభం మొదట్లో స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా క్లాప్ మిత్రాలకు నేరుగా అకౌంట్లో వేతనాలు పడేవని, 2023 తర్వాత పంచాయతీలకు వీరిని అప్పగించడంతో ప్రతినెలా సక్రంగా వేతనాలు అందక అర్ధాకలితో అలమటిస్తున్నారని, కరోనా సమయంలో కూడా తమ ప్రాణాలను పణంగా పెట్టి ముందు వరసలో నిలబడి ప్రజల ఆరోగ్యం కాపాడిన గ్రీన్ అంబాసిడర్లు పట్ల ప్రభుత్వ అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం సంవత్సరాల పాటు జీతాలు చెల్లించకుండా10నెలలు బకాయిలు పెడితే తమ కుటుంబాలను ఎలా పోషించుకోగలరని ఆవేదన వ్యక్తం చేశారు. గ్లౌజులు, సబ్బులు, కొబ్బరి నూనె,మాస్కులు లాంటి కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని కావున పై సమస్యల పరిష్కారానికి ఈనెల 27వ తేదీన జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు నిరసన కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్లు యావన్మంది పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిల్లా పోలీస్ పి,తిరుపతి,కరుణాకర్, అబ్రహం, శంకర్రావు, రాము తదితరులు పాల్గొన్నారు.

# మహిళా మార్ట్ ద్వారా తక్కువ ధరకే నిత్యవసరాలు పంపిణీ








**గరుగుబిల్లి, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాలకు అమలు చేస్తున్న ఏ కార్యక్రమం అయినా పగడ్బందీగా నిర్వహించడంలో గరుగుబిల్లి మండలం "వెలుగు" ముందంజలో ఉందని చెప్పడంలో సందేహం లేదు. ఉన్నతాధికారులు సూచనలు, సలహాలు మేరకు డ్వాక్రా మహిళలు ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించ డంతోపాటు మండల వెలుగు అధి కారులు విజయవంతం చేస్తున్నారు. డ్వాక్రా మహిళలు లక్షాధికారులు కావాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలను అందజేయడం జరుగు తుంది.రుణాలు మంజూరు చేయ డంలో ,అదే విధంగా తీసు కున్న రుణాలను మరల చెల్లించేలా ప్రత్యేక చర్యలు చేపడుతుం డడంతో గరుగు బిల్లి మండల వెలుగు అధికారులు ఉన్నతాధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. పార్వతిపురం మన్యం జిల్లా పరిధిలోని వీరఘట్టం మండల కేంద్రంలో ప్రస్తుతం వెలుగు మండల సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న మహిళా మార్ట్ ద్వారా పండగ సీజన్ లో తక్కువ ధరకే నిత్యవసర సరుకులు అందజేస్తున్నా రు.మహిళా మార్ట్ నుంచి ఇటీవల దసరా పండుగకు డ్వాక్రా మహిళల కు నిత్యవసర సరుకులను అందజేశారు.దీపావళి పండుగకు నిత్యవ సర సరుకులు అందజేసేందుకు ప్రస్తుతం కిట్టులను సిద్ధం చేయడం జరుగుతుందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.వెయ్యి రూపాయలకు 15 రకాల నిత్యవసర సరుకులు అంద జేసేందుకు ఆయా గ్రామాల పరిధి లోని క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయు డు, వడిశాపు లక్ష్మణరావు ,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు తోపాటు కార్యాలయ సిబ్బంది కొప్పర రమేష్, ఉడమల శాంతి కుమారి (శాంతి)లు కిట్టులను సిద్ధం చేయడం జరుగుతుందని పేర్కొన్నా రు.వెయ్యి రూపాయలకు పసుపు (200 గ్రాములు)పంచదార కిలో, శనగలు (1/2 కేజీ) శనగపప్పు (కిలో ), బెల్లం (కిలో), గోధుమపిండి (కిలో) గోధుమ (నూక కేజీ ),టీ పొడి (200 గ్రాములు) జీడిపప్పు (100 గ్రాములు), ఫ్రీడం ఆయిల్ లీటర్ ప్యాకెట్, బాస్మతి బియ్యం కిలో, కిస్మిస్ లు (100 గ్రాములు), పెసర పప్పు (1/2 కేజీ), సాల్ట్ ప్యాకెట్ ఒకటి, మొత్తం 15 వస్తువులు అందజేయడం జరుగుతుందని ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు తెలిపారు.పండుగల సీజన్ నేపథ్యం లో పేద, మధ్యతరగతి కుటుంబా లకు ఆర్థిక భారం తగ్గించేలా వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహిళా మార్ట్ ల ద్వారా నిత్యవసర సరుకు లను పంపిణీ చేయడం జరుగుతుం దని వెల్లడించారు.మండల పరిధిలో ని ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన వి వో ఏ లు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంక ర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి, మండల కళ్యాణి,యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సరస్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ,గులిపల్లి అనూరాధ,గంట క్రాంతికుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి,గుంట కల్పన, నెల్లి లీలాకుమారి,ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి,మంత్రబుడ్డి సుజాత, బొబ్బిలి సుశీల, డోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరి తదితరులు ద్వారా నిత్యవసర కిట్టులను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేయడం జరుగుతుందని ఏపిఎం అప్పలనాయుడు తెలిపారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడిని ఖండించిన సిపిఐ పార్టీ




**పాలకొండ, మేజర్ న్యూస్ :** సుప్రీంకోర్టు న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడిని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి కూరంగి మన్మధరావు ఖండించారు. ఈ సందర్భంగా పాలకొండ పట్నం యాలం సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని సిపిఐ పార్టీ చేపట్టింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని కాపాడుతూ ప్రజాస్వామ్యతంగా పాలన సాగించడానికి అవసరమైన సరైన దిశా దశ నిర్దేశించేది సుప్రీంకోర్టు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజేఐపైన, ఇటీవల కాలంలో భారత రాజ్యాంగం పై విపరీత ధోరణలు వెలుబుచ్చుతున్న మతోన్మాదులు,చాందసవాదులు మనుధర్మ సూత్రాలను అమలు చేయాలని కోరుకుంటున్నా వారిపై పాలకుపక్షం మేతక వైఖరి అవలంబిస్తున్న నేపథ్యంలోనే ఈరోజు సిజెఐని లెక్కచేయకుండా మతోన్మాదైనా న్యాయవాది కాలి బూటును ఇసర్వేయడం ఎంతవరకు సమంజసమో మేధావులారా ఆలోచించాలని కోరారు. నేటి ఈ పరిస్థితులకు బిజెపి పాలన కేవలం మతోన్మాదులను ప్రేరేపించేదిగా ఉందని జిల్లా కార్యదర్శి మన్మధరావు తెలిపారు. ఇప్పటికైనా యిలాంటి మతవన్మాద కార్యక్రమాలను ఆపకపోతే పాలక బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని మన్మధరావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు,కార్యవర్గ సభ్యులు గోపి నాయుడు,నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఇతర సమస్యలతో మరణాలు సంభవించాయి

## డిఎంహెచ్ఓ డా. ఎస్.భాస్కరరావు



**పార్వతీపురం, అక్టోబర్ 8, మేజర్ న్యూస్ :** నిమ్మక సుమన్, నిమ్మక ప్రశాంత్ ఇతర సమస్యలతో మృతి చెందినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కరరావు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఛాంబరులో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా నివాసి నిమ్మక సుమన్ (23) సెప్టెంబర్ 14వ తేదీన గుమ్మలక్ష్మీపురం మండలం బాలేసు గ్రామానికి వచ్చారని అన్నారు. తమ కుటుంబసభ్యుల సమాచారం మేరకు ఆయన గత ఒక నెల రోజులుగా నెల్లూరులో స్టోర్ కీపర్ గా పని చేస్తున్నారని, ఆయన సెప్టెంబర్ 30న ఒడిశా రాష్ట్రం లోని దుర్గపాడు జలపాతాలను సందర్శించి, అదే రోజు సాయంత్రం తిరిగి వచ్చారని అన్నారు. అక్టోబర్ 4న జ్వరం, రెండు సార్లు విరేచనాలు, వాంతులు, పొత్తికడుపు నొప్పితో బాధపడుతూ ఉదయం 11.00 గం.లకు కురుపాం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను సందర్శించారని అన్నారు.అక్కడ పరిశీలించి ఆయనను అక్టోబర్ 5న మధ్యాహ్నం 12.00 గం.ల సమయంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేసి చికిత్స అందించడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లా ఆసుపత్రిలో చేర్చిన సమయానికి రోగి స్థిరంగా,చురుకుగా ఉన్నారని, దురదృష్టవశాత్తు అక్టోబర్ 6న అర్ధరాత్రి 12.30 గం.ల సమయంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఎన్సెఫలోపతి కారణంగా మరణించారని చెప్పారు. అదేవిధంగా నిమ్మక ప్రశాంత్ ( 31 ) జియ్యమ్మవలస మండలం చినడోడిజ గ్రామంలో అక్టోబర్ 5న తీవ్రమైన కడుపునొప్పితో సామాజిక ఆరోగ్య కేంద్రంకి వెళ్లి పరీక్షలు చేయించుకొని అక్కడినుండి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. అయితే అప్పటికే దీర్ఘకాలిక మద్యపానం సేవించడం వలన మల్టిపుల్ ఆర్గాన్స్ పెయిల్యూర్ జరిగి మయోకార్డియల్ ఇన్ఫారక్షన్ తో అక్టోబర్ 5 తేదీన రాత్రి 9.10 గా. లకు మృతి చెందినట్లు ఆయన వివరించారు. ఈ మరణాలు ఇతర సమస్యల కారణంగా జరిగినవే తప్పా, కామెర్లు వలన కాదని ఆయన తెలిపారు.

# ఉత్తరాంధ్రలో అలజడలు సృష్టించేందుకే జగన్ పర్యటన..

**: మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు**

**అచ్చుతాపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అచ్చుతాపురం మండల తెలుగుదేశం పార్టీ సమావేశం మండల అధ్యక్షులు పీల తులసిరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ పార్లమెంట్ మాజీసభ్యులు పప్పల చలపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కూటమి ప్రభుత్వం పనిచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లాలని, కూటమి పార్టీల సమన్వయంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు మరియు కార్యకర్తలను నష్టం కలగకుండా త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని, తెలుగుదేశం పార్టీ నాయకులను మరియు కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తామని, చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సూపర్ సిక్స్ పథకాలలో, సూపర్ జీఎస్టి మరియు సూపర్ సేవింగ్స్ కార్యక్రమని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని కోరారు. వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రశాంతంగా ఉన్న ఉత్తరాంధ్రలో అలజడ సృష్టించేందుకే వస్తున్నాడని, గత ఐదేళ్లు పాలల్లో విధ్వంసం సృష్టించారని, పి పి పి కి ప్రైవేటీకరణకు తేడా తెలియకుండా వైసీపీ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని, కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించి అబ్బో గడుపుకోవాలని వైసిపి పార్టీకి చెందిన నాయకులు అనుకుంటున్నారని, అటువంటివి కార్యక్రమాలను ప్రజలు గమనిస్తున్నారని,




17 మెడికల్ కాలేజ్ లో అందుబాటులోకి వస్తే ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఎంత నిర్లక్ష్యం చేశాడో ఎంత ద్రోహం చేశాడో ప్రజలకు తెలిసిపోతుందని ఈ నాటకాలు డ్రామాలు వైసీపీ పార్టీకి చెందిన వ్యక్తులు చేస్తున్నారని, పిపిపి మోడల్ అంటే ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం కాదని, వైద్య కళాశాల ఆసుపత్రి నిర్మించి 33 ఏళ్ల నిర్వహించిన తర్వాత ప్రభుత్వానికి అప్పగించి వెళ్లడమని ప్రభుత్వ ఆస్తి భద్రంగా ఉంటుందని రోగులకు ఉచిత సేవలు అందుతాయని, ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తుంటే జగన్మోహన్ రెడ్డి చెడగొట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాండ్రేగుల అప్పారావు, పీ ఏ సీ ఎస్ చైర్మన్లు రమణ, జగప్పారావు, రెడ్డి నగేష్, పోనమల్ల కొండబాబు, లాలం రాజు, పుర్రె శ్రీనివాసరావు,యాంద్ర అప్పల నాయుడు, లాలం రమణ,శివ బాపు నాయుడు, ఐటీడీపీ ఇంచార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, రాజాన రామనాయుడు, కట్టమూరు చిత్తేశ్వరరావు, దేశం శెట్టి అప్పలనాయుడు, ఎల్లయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేను నా యువత కార్యక్రమం పోస్టర్ల ప్రారంభించిన ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్



**అచ్యుతాపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి, నియోజకవర్గంలో, నేటి యువతను దేశం కోసం, సమాజ అభివృద్ధి కోసం భాగస్వామ్యం చేసేందుకు నేను నా యువత కార్యక్రమం ఈ నెల 12వ తేదీన తన కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ఒక పోస్టర్ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేటి యువతను ప్రభావశీలులుగా తయారు యుచేసేందుకు రాష్ట్రంలోనే మొట్టమొదటిగా తను ప్రయత్నం చేస్తున్నట్లు, రేపు జరిగే ఆదివారం కార్యక్రమంలో 200 మంది యువత యొక్క ఆలోచనలు, వారి అభిరుచులను తెలుసుకొని సమాజంలో ఇష్టమైన పనిని చేపట్టే విధంగా వాళ్లను ప్రోత్సహించి తరచూ వాళ్ళు కలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తోడ్పడే విధంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి నెల ఒక ఆదివారం 200 మందిని ఎంపిక చేయడం జరుగుతుందని, ఒకసారి వచ్చినవారు మరొకసారి తీసుకోవడం జరగదని, ఈ యొక్క కార్యక్రమానికి 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల మధ్య వయసు ఉన్న యువతి,యువకులు పాల్గొనవచ్చు అన్నారు. ఈరోజు నుంచే ఉత్సాహవంతమైన యువకులు 7577887777 కు ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## 29వ ఏపీ జూనియర్ శపక్ టక్రా చాంపియన్షిప్ కు అనకాపల్లి జిల్లా జట్టులో ఎంపికైన

**- అచ్చుతాపురం కైట్స్ కాలేజీ విద్యార్థులు కస్పాండెంట్ రెడ్డి గణేష్**




**అచ్చుతాపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** 29వ ఏపీ జూనియర్ సెపక్‌టక్రా ఛాంపియన్‌షిప్ - 2025 లో పాల్గొనబోయే అనకాపల్లి జిల్లా జట్టు ఎంపిక 29వ ఆంధ్రప్రదేశ్ జూనియర్ సెపక్‌టక్రా ఛాంపియన్‌షిప్ %-% 2025 లో పాల్గొనబోయే అనకాపల్లి జిల్లా జట్టుకు ఎంపికలు 08-10-2025 న కైట్స్ విద్యా విహార్ స్కూల్, అచ్యుతాపురం లో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ ఎంపికల ప్రక్రియలో అనేక మంది యువ క్రీడాకారులు పాల్గొన్నారు. వారి ప్రతిభను అంచనా వేసి నిష్పక్షపాతంగా తుది జట్టును ఎంపిక చేయడమైనది.ఎంపికైన ఆటగాళ్లు రాష్ట్రస్థాయి టోర్నమెంట్‌లో అనకాపల్లి జిల్లా తరపున 11-10-2025 నుండి 12-10-2025 వరకు డీఎస్ ఏ స్టేడియం, చీరాల, బాపట్ల జిల్లా లో పాల్గొనబోతున్నారు. ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు జిల్లా కీర్తిని చాటుతారని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సెపక్ తక్రా అనకాపల్లి జిల్లా సెక్రెటరీ ప్రవీణ్ , కోచ్ శివ స్కూల్ కరెస్పాండంట్ గణేష్ మరియు ప్రిన్సిపాల్ ప్రసన్న , విద్యార్థులు పాల్గొన్నారు.

## హెచ్. ఐ. వి
## వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత చూపరాదు

**అచ్చుతాపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క్ ర్ స్కీమ్



ఆధ్వర్యంలో అచ్చుతాపురం మండలం చోడపల్లి గ్రామంలో" అడ్వకేసీ మీటింగ్" నిర్వహించడం జరిగింది.లింక్ వర్కర్ స్కీమ్ ప్రోగ్రామ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవింద్ రావు గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కూడా హెచ్. ఐ.వి స్థితి ని తెలుసుకోవాలని,మన గ్రామాలలో ఉన్న హెచ్.ఐ. వి వ్యాధి గ్రస్థుల పట్ల వివిక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించలని మరియు సచివాలయాలు నుండి గవర్నమెంట్ పథకలలో వారికీ సహకారాలు అందిం చలని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు ఐ సి టి సి, ఎస్ టి ఐ, ఏ ఆర్ టి, టీబి సెంటర్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది.గ్రామ కార్యదర్శి చంద్ర శేకేర్ మాట్లాడుతూ అర్హతని బట్టి వారికీ పథకాల్లో అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. ఎం ఎల్ హెచ్ పి బి. భవాని మాట్లాడుతూ లింక్ వర్కర్ స్కీమ్ ద్వారా గ్రామాల్లో మంచి సర్వీసెస్ ఇవ్వడం జరుగుతుంది వాటి అన్నిటిని కూడా గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిసేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎం వి కరుణ ఆశ కార్యకర్త సూర్య లక్ష్మి,క్లస్టర్ లింక్ వర్కర్స్ ఎం సరస్వతి, పి ఉద్దీప, యూత్ మెంబర్స్ సచివాలయం స్టాఫ్, గ్రామస్తులు మొదలైనవారు పాల్గొన్నారు.

## పవర్ లిఫ్టింగ్ పోటీలకు రిఫరీ గా ఉపాధ్యాయుని నాగజ్యోతి

**రావికమతం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయుని పివిఎం నాగజ్యోతి పవర్ లిఫ్టింగ్ పోటీలకు రిఫరీగా ఎంపికయింది. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఈనెల 9 నుంచి నిర్వహిస్తున్న నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు రిఫరీగా ఎంపిక చేస్తూ నిర్వాహకులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమె బెంగళూరు తరలి వెళ్లారు.



కొత్తకోట గ్రామానికి చెందిన ఉపాధ్యాయిని నాగజ్యోతి ప్రస్తుతం రోలుగుంట హైస్కూల్లో ఇంగ్లీష్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. ఉపాధ్యాయ వృత్తి తో పాటు ఆమె కు క్రీడల పట్ల కూడా మక్కువ. దీంతో వెయిట్ లిఫ్టింగ్ పై ఆమె శిక్షణ తీసుకుంది. పలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పవర్ లిఫ్టింగ్ ఫోటోలో పాల్గొని మెడల్స్ సాధించింది. 2024లో వెయిట్ లిఫ్టింగ్ రిఫరికి సంబంధించి నిర్వహించిన పోటీ పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణరాలయింది ఆనాటి నుంచి పోటీల్లో పాల్గొనడంతో పాటు రిఫరీగా కూడా వ్యవహరిస్తుంది తాజాగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పోటీలకు రిఫరీగా ఎంపికయింది.

# పోతలూరులో డ్రైనేజీ సమస్య పరిష్కారం

**రావికమతం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** తోటకూర పాలెం పంచాయతీ శివారు పోతులూరు గ్రామంలో గత కొంతకాలంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి గ్రామ ప్రజలతో చర్చించి పరిష్కరించారు.. ఈ గ్రామములో నిర్మించిన సిమెంట్ రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ లేకపోవడంతో వాడుక నీరు రోడ్లపై నిలిచిపోతుంది. ఈ నీటిని ప్రధాన డ్రైనేజీకు మళ్లించేందుకు ఈ వీధిలోని గృహ యజమానులు సిమెంటు రోడ్డును తవ్వి పైపులు అమర్చు నేపథ్యంలో కొంతమంది అడ్డగించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణం డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ఆదేశించారు. ఈ మేరకు డిప్యూటీ ఎండిఓ గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజలతో మాట్లాడి డ్రైనేజీకి రోడ్డు అడుగు భాగంలో పైపులు అమర్చుటకు అందరిని ఒప్పించారు.



# పరిశుభ్రత ప్రజాఉద్యమం కావాలి

**: సీబీసీ రాష్ట్ర డైరెక్టర్ రత్నాకర్**

**అనకాపల్లి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పరిశుభ్రతను ప్రజా ఉద్యమంగా మార్చే లక్ష్యంతో దేశవ్యాప్తంగా 'స్వచ్ఛతా హి సేవ' కార్యక్రమం జరుగుతుందని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) డైరెక్టర్ పి.రత్నాకర్ పేర్కొన్నారు. పట్టణంలోని శ్రీ గౌరీ గ్రంథాలయంలో బుధవారం జరిగిన 'స్వచ్ఛత' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నిరుపయోగంగా ఉన్న వస్తువులు, చెత్తాచెదారం, బూజులను తొలగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా పెట్టుకోవాలని, పారిశుధ్యం మెరుగుదలను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్‌కు స్వస్తి చెప్పేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. రీసైక్లింగ్, పునర్వినియోగం, బయోమైనింగ్, బయోరిమిడియేషన్ ద్వారా పాత డంపింగ్ యార్డులను శుభ్రం చేసి పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. స్వచ్ఛ కార్యక్రమంలో పాల్గొన్న వారు మైగవ్ యాప్లో నమోదు చేసుకుని ఫొటోలను జతపరచడం ద్వారా సర్టిఫికెట్ పొందవచ్చన్నారు. సమాజంలో పరిశుభ్రత పట్ల అవగాహన పెంపుదల, పౌరుల భాగస్వామ్యం, వ్యర్థ పదార్థాలు లేకుండా చేయడం స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలన్నారు. పనికి రాని వస్తువులు, వ్యర్థాలను తొలగించాలన్నారు. ప్రతి ఏటా 100 గంటలు లేదా ప్రతి వారానికి రెండు గంటలు శ్రమదానం చేసి పరిశుభ్రంగా ఉండే సంకల్పానికి ప్రతి ఒక్కరూ శ్రీకారం చుట్టాలని సీబీసీ రాష్ట్ర డైరెక్టర్ పి.రత్నాకర్ అన్నారు. కార్యక్రమంలో శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాండ్రేగుల వెంకటరమణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ద శ్రీనివాసరావు, గ్రంథాలయ కోశాధికారి ఆడారి మోహనరావు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.), ఎస్.ఎం.నాయుడు, ఆడారి గంగాధర్, బొడ్డేడ జగ్గఅప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, పాఠకులు 'స్వచ్ఛత' ప్రతిజ్ఞ చేశారు. ప్రతిజ్ఞ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.



# "కొల్లాపుట్టు"లో జీఎస్టీ తగ్గింపుపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం

**దుంబ్రిగుడ, అక్టోబర్ 08, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కొల్లాపుట్టు గ్రామపంచాయతీ పరిధిలోని బిట్రగండ, వై. కొల్లాపుట్టు రెవెన్యూ గ్రామాల ప్రజలకు ఆర్థిక సంస్కరణల అవగాహన వారోత్సవాల నేపథ్యంలో బుధవారం జీఎస్టీ తగ్గింపుపై క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పి. రామ్మూర్తి, సెక్రటరీ గురుమూర్తి పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామ్మూర్తి మాట్లాడుతూ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఆర్థిక నిర్ణయంతో ప్రవేశపెట్టిన జీఎస్టీ 2.0 వల్ల ప్రజలకు, వ్యాపారులకు ఆర్థికంగా మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం సెక్రటరీ గురుమూర్తి మాట్లాడుతూ, వివిధ వస్తువులపై జీఎస్టీ ఎంత తగ్గిందనే విషయంపై సమాచారం అందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ జీఎస్టీ తగ్గింపు వివరాలను అర్థం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వి. భీమన్న, వార్డు సభ్యుడు సుందర్, పెసా కమిటీ సభ్యులు కొండలరావు, ప్రభుదాస్, గ్రామ పెద్ద పండు, నేచర్ సిబ్బంది కస్తూరి కావ్య, డోక్రా మహిళా సంఘం సభ్యులు, అంగన్‌వాడీ కార్యకర్త అప్పలమ్మ, ఆశా కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జగన్ నర్సీపట్నం పర్యటనను అడ్డుకుంటాం దళిత సంఘాలు నాయకులు హెచ్చరిక

**నర్సీపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 9న చేపట్టనున్న నర్సీపట్నం పర్యటనను అడ్డుకుంటామని పలు దళిత సంఘాలు తీవ్రంగా హెచ్చరించాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డాక్టర్ సుధాకర్‌కు జరిగిన అన్యాయంపై ఇప్పటికీ న్యాయం జరగలేదని, ఆయన మృతిపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని వారు డిమాండ్ చేశారు. కరోనా సమయంలో మాస్కులు, పీపీఈ కిట్లు అడిగినందుకే డాక్టర్ సుధాకర్‌ను మానసికంగా వేధించి, రోడ్డుపై దాడి చేయడం వల్లే ఆయన మృతి సంభవించిందని సంఘాల నేతలు ఆరోపించారు. జగన్ రెడ్డి నర్సీపట్నంలో అడుగుపెట్టే ముందు డాక్టర్ సుధాకర్ సమాధి వద్ద బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు. ఒక మాస్క్, పీపీఈ కిట్ అందించలేని వారు ఇప్పుడు నర్సీపట్నంలో మెడికల్ కాలేజీ కడతామని చెప్పడం ప్రజలను మోసగించడమేనని విమర్శించారు. గత పాలనలో దళితులపై హత్యలు, దాడులు విపరీతంగా పెరిగాయని, కోడికత్తి శ్రీను, ఎమ్మెల్సీ డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసుల్లోనూ దళితులకు న్యాయం జరగలేదని వారు గుర్తు చేశారు. ఎన్ ఎం సి అనుమతులు లేని మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేయడం, 500 కోట్ల తోటి రుషికొండపై ప్యాలెస్ నిర్మించడం ద్వారా ప్రజాధనాన్ని జగన్ దుర్వినియోగం చేశారని ఆరోపించారు. డాక్టర్ సుధాకర్ కుటుంబానికి క్షమాపణ చెప్పకుండా పర్యటనకు వస్తే, ఆయనను అడ్డుకుని నిరసనలు తెలుపుతామని దళిత సంఘాల నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రగతి ఐక్య సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా అధ్యక్షుడు కొండ్రు మరిదయ్య, అనకాపల్లి జిల్లా దళిత కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్షుడు చిట్ల చలపతిరావు, మాల మహానాడు జిల్లా కార్యదర్శి సహదేవుడు, దళిత హక్కుల పోరాట సమితి నేత కొండ్రు అప్పారావు, దళిత సేవా పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు యాదగిరి దాసు తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభ్యాసంలో విద్యార్థులకు మెళుకువలు నేర్పించాలి



**అరకులోయ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెళుకువలు నేర్పించాలని సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ స్వామినాయుడు సూచించారు.విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన కోసం టీచింగ్,రైటింగ్,లెవిల్స్(టిఎ ఆర్ఎల్)పై ఉపాధ్యాయులకు నిర్వహించిన తొలివిడత శిక్షణా తరగతులు బుధవారం ముగిశాయి.స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనంలో ఈ నెల 6వ తేదీ సోమవారం ప్రారంభమైన తరాల శిక్షణా తరగతుల ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి నాయుడు మాట్లాడుతూ విద్యా బోధనకు తరాల శిక్షణా తరగతులు దోహదపడతాయన్నారు. వరుసగా మూడు రోజులపాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థికి చదవడం, రాయడంలో మెళుకువలను నేర్పించాలని ఆయన సూచించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడోవ తరగతి నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు సరైన స్థాయిలో బోధించడంపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.శిక్షణ తరగతులను రెండు విడతలుగా నిర్వహిస్తున్నామని,తొలి దశ శిక్షణ తరగతులు ముగిశాయని ఆయన చెప్పారు.రెండో దశ శిక్షణా తరగతులు ఈ నెల 9వ తేదీ గురువారం ప్రారంభమై 11వ తేదీ శనివారం వరకు కొనసాగుతాయన్నారు.శిక్షణా తరగతులలో అన్ని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు విద్యా బోధనపై మెళుకువలు, సూచనలు అందిస్తున్నట్టు సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ స్వామి నాయుడు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంవో కె. భాస్కరరావు,మండల విద్యాశాఖ అధికారి వంతల. త్రినాధరావు,స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మోహన్ రావు,స్కూల్ కాంప్లెక్స్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు జి. వాసుదేవ్,డి.రమేష్,ఆర్ట్ టీచర్ పి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# గవాయిపై దాడి దుర్మార్గం చర్య

**- దళిత సంఘాలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన**



**నర్సీపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై చెప్పుతో దాడి చేయడం అన్యాయమని దళిత గిరిజన సంఘాలు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు నర్సీపట్నం అభి సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలియజేశారు అనంతరం కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ రెల్లి చిరంజీవి మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని విమర్శించారు అనే నెపంతో సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేశారని దేశ అత్యున్నత న్యాయస్థానం లో న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సామాన్యులు పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు వెనకబడిన వర్గాలపై మతవాదులు దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయని అన్నారు సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి రాజ్యాంగం పై దాడి జరిగినట్లు భావిస్తున్నామని అన్నారు ఇలాంటి దారులు జరిగితే ప్రజాస్వామ్యానికి రక్షణ ఎక్కడుంటుందని అన్నారు ఇటువంటి సంఘటనలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు సబ్బే హరిప్రసాద్ రెల్లి హక్కుల పోరాట సమితి నాయకులు మంగళగిరి తలుపులు భూపతిని లావరాజు కెవిపిఎస్ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

# మరోమారు సిఐటియు కార్యదర్శిగా ఉమామహేశ్వర రావు

**అరకులోయ, అక్టోబర్ 8, మేజంన్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శిగా వి. ఉమామహేశ్వరరావు మళ్లీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్వపు సిఐటియు అల్లూరి జిల్లా కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసి కార్మికులకు విశిష్ట సేవలు అందించిన ఆయనను మరో మారు ప్రధాన కార్యదర్శిగా కార్మిక వర్గం ఎన్నుకుంది. అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు రెండో మహాసభలు ముగిసిన సందర్భంగా సిఐటియు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్. నరసింగరావు పర్యవేక్షణలో అల్లూరి జిల్లా సిఐటియు నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు నూతన అధ్యక్షుడిగా బోనంగి. చిన్నయ్య పడాల్,ప్రధాన కార్యదర్శిగా వి. ఉమామహేశ్వరరావు, కోశాధికారిగాఎస్.బి. పోతురాజు,సహాయ కార్యదర్శులుగా కె.భాగ్యలక్ష్మి, భగ్‌త్రామ్,దీనబంధు, ఉపాధ్యక్షులుగా కిల్లో. మొసియా,జి. సత్యనారాయణ,కొర్రా. శంకరరావు,దురియా.నాగమ్మ, రేణుక,వెంకటగిరి,ఎల్.బి.రాజ్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యవర్గంలో 40 మంది కార్మికులు కార్యనిర్వాహక సభ్యులుగా వ్యవహరిస్తారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి గా మరొక మారు ఏకగ్రీవంగా ఎన్నికైన వి.ఉమామహేశ్వర రావు విలేఖరులతో బుధవారం మాట్లాడుతూ త్వరలో నూతన కార్యవర్గాన్ని సమావేశ పరుస్తామన్నారు.



## అరకులోయ ఐసిడిఎస్ పిఓగా లక్ష్మీ లావణ్య

**అరకులోయ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం (ఐసిడిఎస్) అరకులోయ ప్రాజెక్ట్ అధికారిణిగా సిహెచ్.లక్ష్మీ లావణ్య నియమితులయ్యారు.సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకం అనంతగిరి ప్రాజెక్టులో సూపర్ వైజర్ గా పనిచేస్తున్న ఆమెను ఈ ప్రాజెక్టు సిడిపిఓ గా నియమిస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా సమగ్ర శిశు మహిళా అభివృద్ధి సేవా పథకం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నేపథ్యంలో అరకులోయ ప్రాజెక్టు ఐ సి డి ఎస్ అధికారిణిగా సిహెచ్.లక్ష్మీ లావణ్య బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆమె పూర్తిస్థాయి అధికారిణిగా వ్యవహరిస్తారు. ఇంతవరకు ఇక్కడ సిడిపిఓ గా పనిచేసిన శారద స్వచ్ఛందంగా పదవీ విరమణ చేశారు.దీంతో నూతన సిడిపిఓ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. నూతన ఐసిడిఎస్ అరకు లోయ ప్రాజెక్ట్ అధికారిణికు ప్రాజెక్టు సిబ్బంది సాదరంగా స్వాగతం పలికారు.



## చౌడువాడ, కొత్తకోట పీహెచ్సీల స్ఫూర్తితో జిల్లాలోని ఆసుపత్రులు నిర్వహణ

**– కలెక్టర్ విజయ కృష్ణన్**

**అనకాపల్లి, అక్టోబర్ 8, మేజంన్యూస్:** జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణ ఆంధ్ర 2025 కార్యక్రమంలో భాగంగా వైద్యఆరోగ్య శాఖలో ఉన్నటువంటి శుభ్రత, పనితీరును బట్టి రాష్ట్రంలో 1509 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పోటీ పడగా, అందులో అనకాపల్లి జిల్లాలోని చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య



కేంద్రంనకు రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ ఆసుపత్రి కేటగిరిలో ప్రథమ బహుమతి ఎంపిక చేసి, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం. హైమవతి, చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ కె. మాలం నాయుడు అక్టోబర్ 6వ తేదిన విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రములో ప్రథమ బహుమతిని తీసుకున్నారు. అలాగే అనకాపల్లి జిల్లా స్థాయిలో కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికు స్వచ్ఛ ఆసుపత్రి కేటగిరిలో ప్రథమ బహుమతి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ చేతుల మీదుగా కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ కె ఎం సురేఖ అవార్డు తీసుకున్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో యున్న అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలును అభివృద్ధి పంథాలో నడిపించాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. హైమవతికి సూచించారు.

## మారేపల్లిలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం

**– మండల భాజపా అధ్యక్షురాలు ఆవుగడ్డ సత్యవేణి**

**దేవరాపల్లి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మండలంలో మారేపల్లిలో గ్రామ పంచాయతీలో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని మండల భాజపా పార్టీ అధ్యక్షురాలు ఆవుగడ్డ సత్యవేణి నాయుడమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. గుండె జబ్బులు, గర్భాశయ క్యాన్సరు వంటి దీర్ఘకాలి వ్యాధులతో పాటు బాధపడుతున్న వారు ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు.వీటితోపాటు కంటి పరీక్షలు ఈసీజీ స్కానింగ్ ఉచితంగా చేయడం జరుగుతుందని కంటి సమస్యలతో బాధపడుతున్న వారికిరాయితీపై కళ్లద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



## భారీ వర్షం పడడంతో ఉప్పొంగిన వాగు నిలిచిపోయిన రాకపోకలు



**అనంతగిరి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం దముకు వారపు సంతలో ఈరోజు కురిసిన భారీ వర్షానికి. సమీపంలో గల వంతెన వద్ద వరద ఉధృతంగా వంతెన పైనుంచి ప్రవహించడంతో.వంతెన పై వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులందరూ ఒక్కసారి ఒడ్డు వైపు పరుగు తీశారు. దీంతో వ్యాపారస్తులు యొక్క సామగ్రి అంత వాగులో కొట్టుకుపోయింది. ఏలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో వ్యాపారస్తులు మరియు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు సుమారు 2 గంటల పాటు వాహనాలు స్తంభింపబడ్డాయి. తర్వాత వరద ఉధృతి తగ్గడంతో వాహనాలు రాకపోకలు కొనసాగించారు.

## డెల్ టెక్నాలజీస్ భారతదేశంలో చిన్న, మధ్య తరహా వ్యాపారాల కోసం

**– కొత్త డెల్ ప్రో ఎసెన్షియల్ ల్యాప్టాప్లు ప్రారంభం**

**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** డెల్ టెక్నాలజీస్ ఈరోజు భారతదేశంలో డెల్ ప్రో 14 ఎసెన్షియల్ మరియు డెల్ ప్రో 15 ఎసెన్షియల్ ల్యాప్టాప్లను ప్రారంభించింది. చిన్న మరియు మధ్య తరహా వ్యాపారాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన ఈ ల్యాప్టాప్లు నమ్మదగిన పనితీరు, మన్నిక మరియు దీర్ఘకాలిక బ్యాటరీ జీవితాన్ని అందిస్తాయి. ఈ పరికరాలు భాగస్వాములు మరియు డిస్ట్రిబ్యూటర్లు విస్తృత రంగాల్లో కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా పరిష్కారాలను అందించడానికి సహాయపడతాయి. కొత్త డెల్ ప్రో 14 ఎసెన్షియల్ మరియు ప్రో 15 ఎసెన్షియల్ ల్యాప్టాప్లు %ఏవీడీ%ల కోసం ఐటీ నిర్వహణను సులభతరం చేయడానికి రూపొందించబడ్డాయి. ఇవి ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ, సులభమైన మేనేజ్మెంట్ మరియు విశ్వసనీయ పనితీరును అందిస్తాయి. ఇంటిగ్రేటెడ్ సెక్యూరిటీ, సులభమైన మేనేజ్‌మెంట్ మరియు నమ్మదగిన పనితీరు వంటి ఫీచర్లు ఉన్నాయి. డెల్ మేనేజ్‌మెంట్ పోర్టల్ ద్వారా క్లౌడ్ ఆధారిత ఫ్లీట్ మేనేజ్‌మెంట్ మరియు అప్లికేషన్ పబ్లిషింగ్ సదుపాయాన్ని కూడా అందిస్తాయి. హార్డ్వేర్ స్థాయి ఎన్‌క్రిప్షన్, ఫింగర్‌ప్రింట్ రీడర్ మరియు లాక్ స్లాట్ వంటి ఫీచర్లు వ్యాపార కార్యకలాపాలు భద్రంగా కొనసాగడానికి సహాయపడతాయి.

## అటవీ జంతువుల సంరక్షణపై అవగాహన



**పెదబయలు, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** అటవీ జంతువుల సంరక్షణ వారోత్సవాలు భాగంగా అటవీ శాఖ సిబ్బంది విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు బుధవారం పెదబయలు టెరిటోరియల్ రేంజ్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో పెదబయలు మండలం గుల్లేలు పంచాయతీ రాయిమామిడి గ్రామంలో ఎంపీయూపి స్కూలు విద్యార్థులకు, గ్రామ ప్రజలకు అటవీ జంతువులు సంరక్షణ అందరి బాధ్యత నినాదంతో విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు. అటవీ జంతువులు వేటాడడం నేరమని అటవీ జంతువులు వేటాడే వారిపై అటవీ చట్టాల ద్వారా శిక్షకు అర్హులవుతారని అవగాహన కల్పించారు అటవీ జంతువులు సంరక్షణ అందరి బాధ్యత ప్రకృతి నీ ప్రేమిద్దాం జంతువులను రక్షిద్దాం పలు అంశాలపై విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ సుజనా శ్రీ బిట్ ఆఫీసర్లు రుక్మిణి, అనుష్క, నీలకంఠం,గోమంగిని గురుకులం పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నర్సీపట్నం జరిగే జగన్ పర్యటనను విజయవంతం చేయండి

**– వైయస్సార్ పార్టీ యువ నాయకులుచందక శ్రీనివాసరావు**

**అచ్చుతాపురం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** నేడు నర్సీపట్నంలో జరిగే జగన్ పర్యటనను విజయవంతం చేయాలని అచ్చుతాపురం మండలం నరేంద్రపురం గ్రామ వైయస్సార్ పార్టీ యువ నాయకుడు వైయస్సార్ పార్టీ యువ నాయకులు చందక శ్రీనివాసరావు మండల ప్రజలకు పిలుపు నర్సీపట్నం లో మాకవరపాలెం వద్ద మెడికల్ కాలేజ్ను పరిశీలించడానికి వస్తున్న జగన్ యాత్రను విజయవంతం చేయాలని మండల ప్రజలను కోరారు.



## టయోటా కిర్లోస్కర్ మోటార్ ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ విడుదల

**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** 2024 లీడర్ ఎడిషన్ విజయాన్ని కొనసాగిస్తూ, టయోటా కిర్లోస్కర్ మోటార్స్ (టీ కే ఎం) 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్‌ను మార్కెట్లోకి తీసుకువస్తోంది. రీఫ్రెష్ చేయబడిన స్టైలింగ్, ప్రీమియం మెరుగుదలలు మరియు స్పోర్టియర్ డిజైన్‌తో, ఈ తాజా ఎడిషన్ ఫార్చ్యూనర్ యొక్క కమాండింగ్ రోడ్ ప్రెజెన్స్ను మరింత పెంచుతూ, కస్టమర్లకు ధైర్యవంతమైన, డైనమిక్ ఎస్ యూ వీ అనుభవాన్ని అందిస్తుందని టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రతినిధి వరీందర్ వాధ్వా చెప్పారు. సమకాలీన స్టైలింగ్ మరియు సాటిలేని పనితీరును కోరుకునే ఎస్ యూ వీ అభిమానుల ఆకాంక్షలను తీర్చడానికి 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ జాగ్రత్తగా రూపుదిద్దబడిందన్నారు. ఫార్చ్యూనర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, లీడర్ ఎడిషన్ అద్భుతమైన పనితీరు, నమ్మకమైన ఆఫ్-రోడ్ సామర్థ్యం, మరియు 2.8 ఎల్ డీజిల్ ఇంజిన్‌తో నడిచే సౌకర్యవంతమైన రైడ్‌ను అందిస్తుందన్నారు. ఈ తాజా 2025 ఫార్చ్యూనర్ లీడర్ ఎడిషన్ 4 క్రాస్ 2 ఆటోమేటిక్ మరియు మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ వేరియంట్‌లలో లభ్యమవుతుందని, మరియు యాటిట్యూడ్ బ్లాక్, సూపర్ వైట్, పెర్ల్ వైట్, సిల్వర్ రంగుల్లో అందుబాటులో ఉంటుందన్నారు.




### మాజీ కౌన్సిలర్ తండ్రి మృతికి నివాళులర్పించిన వైసీపీ నాయకులు

**భీమునిపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక 2వ వార్డు సంతపేటలో మాజీ కౌన్సిలర్ వైసిపి నాయకులు చేట్ల.ఎల్లయ్య రెడ్డి తండ్రి పెద్ద ఖర్మసందర్భంగావైసిపి 2వ వార్డు అధ్యక్షుడు చిల్లా.భాస్కర్ రెడ్డి, కార్యదర్శి జీరు.వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగీ హరికిరణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిట్ట.శ్రీను,చిల్లా.బాబాయ్ రెడ్డి,మునకల.ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి,చిల్లా.గణేష్ రెడ్డి,చిట్టి రెడ్డి, చేట్ల. తాతయ్యరెడ్డి, సరగడ శివాంజనేయ రెడ్డి, సూరినరసయ్య రెడ్డి,కొసన.సూరి,చిల్ల.సూరిబాబు తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# సొంత ఊర్లో తల్లి తండ్రి పేరు ను చిరస్మరణీయం చేసిన తనయుడు అవంతి..

**- తాను పుట్టిన ఊరికి సొంత నిధులతో కళ్యాణ మండపం నిర్మించిన మాజీ మంత్రి అవంతి**

**- స్థితి కలిగితే గతిని మరిచిపోయే ఈరోజుల్లో తల్లి లాంటి తన సొంత ఊరిని మరువని తనయుని గా నిరూపించుకున్న అవంతి**




**భీమునిపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** అడగనిదే అమ్మ అయినా అన్నం పెట్టని ఈరోజుల్లో అడగకుండానే తాను పుట్టిన ఊరికి ఏమి కావాలో తెలుసుకుని తన తల్లితండ్రి పేరును చిరస్థాయిగా నిలిపేలా ముత్తంశెట్టి వెంకట నారాయణ శ్రీమతి నాగేశ్వరమ్మ పేరు మీద తన సొంత నిధులతో నూజివీడు మసునూరు మండలం గోపవరం గ్రామంలో కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టి బుధవారం వేద పండితులు మంత్రోచ్చారణల మద్య భక్తి శ్రద్ధలతో సతీ సమేతంగా పూజ లో పాల్గొని కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేశారు. వివాహ కార్యక్రమాలు మరియు ఎలాంటి కార్యక్రమాలు నిర్వహణ కోసమైనా కళ్యాణ మండపం లేని చోట అవంతి శ్రీనివాసరావు ద్వారా గ్రామస్తులకు ఆ లోటు తీరడం వలన గ్రామ ప్రజలు సంతోషంతో అవంతికి దన్యవాదాలు తెలిపారు. అవంతి నిర్మించిన ఈ కళ్యాణ మండపం కు గ్రామ పెద్దలు స్పందిస్తూ అవంతి మా గ్రామస్థుడైన ఆయన అవంతి విద్యా సంస్థల అధినేత గా, రాజకీయ నేతగా ఎదిగినా ఎక్కడ ఉన్నా తాను పుట్టిన గ్రామాన్ని మరవడం గాని, గ్రామం విషయంలో ఏనాడు ఆలసత్వం చూపడం గాని చేయలేదని, కళ్యాణ మండపం ఒకటే కాదు గతంలో గ్రామంలో తన సొంత నిధులతో 3 ఎకరాలు స్థలం కొని కాశీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయాన్ని నిర్మించారు. అదే ప్రాంతంలో 1కోటి రూలతో కళ్యాణ మండపం నిర్మించి ప్రారంభోత్సవం చేశారు. బస్ స్టాప్ నిర్మాణం చేపట్టడంతో పాటు గతంలో గ్రామంలో ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం కోసం రూ10 లక్షలు రూ స్దలం కొని అందివ్వడం కూడా చేశారని, గ్రామానికి ఉపయోగకరమైన ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు అవంతి శ్రీనివాసరావు చేశారని, ఆయన చేసిన అభివృద్ధి పనులకు,సేవలను గ్రామస్తులు గ్రామ పెద్దలు అవంతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయంలో చతుర్ధ తిరుపవిత్రోత్సవాలు...

**భీమునిపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో స్వామి వారికి జరుగుతున్న చతుర్ధ తిరు పవిత్రోత్సవాల సందర్భముగా కుభేర హవనం, ఐశ్వర్య లక్ష్మీ అమ్మవారికి లక్ష కుంకుమార్చన, స్వామి వారికి, పరివార దేవతలకు, దివ్య పవిత్ర సమర్పణ జరిగినది. చివరి రోజున బుధవారం శ్రీ వారికి శాంతి కళ్యాణం అతి వైభవముగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీ రావు, కలిగొట్ల శ్రీనివాసరావు, వి. తాతాజీ, ఆలయ అర్చకులు పురాణం శేషా చార్యులు వారి అర్చక బృందం వారి పర్య వేక్షణలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి. అశేష భక్త జనులు ఈ ఉత్సవంలో పాల్గొని స్వామి వారి తీర్ధ ప్రసాదాలు సేవించి తరించారు .



# మాజీ కౌన్సిలర్ తండ్రి మృతికి నివాళు లర్పించిన వైసీపీ నాయకులు

**భీమునిపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** స్థానిక 2వ వార్డు సంతపేటలో మాజీ కౌన్సిలర్ వైసిపి నాయకులు చేట్ల.ఎల్లయ్య రెడ్డి తండ్రి పెద్ద ఖర్మసందర్భంగావైసిపి 2వ వార్డు అధ్యక్షుడు చిల్లా.భాస్కర్ రెడ్డి, కా ం ్ య ద ్ రి ్శ జీరు.వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బింగీ హరికిరణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పిట్ట.శ్రీను,చిల్లా.బాబాయ్ రెడ్డి,మునకల.ఆదినారాయణ, దల్లి అప్పలరెడ్డి,చిల్లా.గణేష్ రెడ్డి,చిట్టి రెడ్డి, చేట్ల. తాతయ్యరెడ్డి, సరగడ శివాంజనేయ రెడ్డి, సూరినరసయ్య రెడ్డి,కొసన.సూరి,చిల్ల.సూరిబాబు తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.



# భీమిలి మద్దిపేట గ్రామంలో పొలంబడి



**భీమునిపట్నం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** భీమిలి మండలం మద్దిపేట గ్రామంలో బుధవారం ఉత్తమ యాజమాన్య పద్ధతుల్లో వరిసాగు పొలంబడి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో సాగులో వస్తున్న శాస్త్రీయ పద్ధతులు, ఎరువులు, పురుగుమందులు వినియోగం మరియు విత్తనం నుండి విక్రయం వరకు పాటించాల్సిన అంశాలపై అన్నదాతలను చైతన్యపర్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలియచేశారు. సాగులో యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్గించడం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించడం, ఆరోగ్యకరమైన పంటను పండించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. ఈ పొలంబడిలో 30 మంది రైతులు చొప్పున ఎంపిక చేసి 25 ఎకరాల విస్తీర్ణంలో 14 వారాలు రైతులకు శిక్షణ అందించడంతో పాటు రైతులనే శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమని వ్యవసాయాధికారి శివకోమలి తెలిపారు. బుధవారం12వ వారం కార్యక్రమంలో సస్యరక్షణ లో భాగం గా కిట్స్, పర్యవేక్షణ పరికరాలు పొలంబడి రైతులకి పంపిణీ చెయ్యడం జరిగింది. దానివల్ల పురుగు ఉధృతి ఎంత ఉందో తెలుసుకోవచ్చని దాని ద్వారా చర్యలు తీసుకోవచ్చని వారు తెలియచేయ్యడం జరిగింది. అలాగే రైతులు పొలంలో పొలం పరిసరాల విశ్లేషణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి స్వాతి, ఇన్వి జులేటర్ ప్రమీల రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కుందు రామారావు, ఐఆర్ఎస్ఈ, వాల్టెయిర్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ గా బాధ్యతలు స్వీకరణ



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ ఐఆర్ఎస్ఈ, 2006 బ్యాచ్ కు చెందిన అధికారి కుందు రామారావు, తూర్పు కోస్ట్ రైల్వేలోని వాల్టెయిర్ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఏ డి ఆర్ ఏం గా బాధ్యతలు స్వీకరించారు.శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుండి వచ్చిన రామరావు విద్యా ప్రయాణం గెడ్డవూరులోని ఏంపి పి స్కూల్ లో 5వ తరగతి వరకు ప్రారంభమై, యెర్రముక్కంలోని జడ్ పి స్కూల్ లో 10వ తరగతి వరకు తన చదువును పూర్తి చేసింది. ఆయన తణుకులోని ఎస్ ఏం వి పాలిటెక్నిక్ నుండి సివిల్ ఇంజనీరింగ్ లో డిప్లొమా, తరువాత మే 2002లో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సివిల్ ఇంజనీరింగ్ లో బి.టెక్ పూర్తి చేశారు. ప్రజా సేవ పట్ల మక్కువ దృఢ సంకల్పం కలిగి, ఆయన 2006లో ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసెస్ ఐ ఈ ఎస్ పరీక్షలో ఉత్తీర్ణులై, ఆల్ ఇండియా 44వ ర్యాంక్ సాధించి, ప్రతిష్టాత్మక ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ లో చేరారు. కుందు రామారావు భారత రైల్వేలోని వివిధ జోన్లలో వివిధ కీలక హెూదాల్లో సేవలందించారు. ఆయన నాగ్‌పూర్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ ఏ డి ఈ ఎన్ రాయ్‌పూర్‌లో సీనియర్ ఏ డి ఈ ఎన్, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వేలోని బిలాస్‌పూర్‌లో సీనియర్ డివిజనల్ ఇంజనీర్, విజయవాడలో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ మరియు దక్షిణ మధ్య రైల్వేలోని గుంటూరులో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్ గా పనిచేశారు. తన కొత్త నియామకానికి ముందు, ఆయన విజయవాడ, దక్షిణ మధ్య రైల్వేలో డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ట్రాక్ మెషీన్ గా పనిచేశారు. సివిల్ ఇంజనీరింగ్ రైల్వే కార్యకలాపాలలో విస్తృత అనుభవం ఉన్న కె రామారావు తన అత్యుత్తమ అంకితభావంతో కూడిన సేవకు గుర్తింపు పొందారు, 2010 సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే మరియు 2020 సౌత్ సెంట్రల్ రైల్వే లలో జనరల్ మేనేజర్ అవార్డులను పొందారు. ఆయన జపాన్‌లో హై-స్పీడ్ రైలు కార్యకలాపాలపై ప్రత్యేక శిక్షణ పొందారు. వినయపూర్వకమైన నేపథ్యం నుండి వచ్చిన రామారావు, అలీపుర్దువార్ జంక్షన్‌లో గ్రూప్-డి ఉద్యోగిగా పనిచేసిన తన తల్లిని స్ఫూర్తిగా పేర్కొన్నారు, అక్కడ ఆయన రైల్వేలపై తొలి ఆసక్తిని పెంచుకున్నారు. తన వృత్తిపరమైన నైపుణ్యంతో పాటు, ఆయన చదరంగంలో మక్కువ కలిగిన వ్యక్తి. ఆయన సోదరుడు, సోదరి, ఇంజనీరింగ్ చదువుతున్న కుమార్తె, పదో తరగతి చదువుతున్న కుమారుడు ఉన్నారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

**- BJP జిల్లా అధ్యక్షులు పరశురామ్ రాజు**

**మద్దిలపాలెం, అక్టోబర్ 8, మేజర్‌న్యూష్:** పేద మధ్యతరగతి వర్గాలకు వ్యవసాయ, విద్య, వ్యాపార రంగానికి సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వానికి మద్దతుగా DR.V.S కృష్ణ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ విజయ్ బాబు గారి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ....సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు గారు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి విద్యార్థులకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ గారికి మరియు ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా జీఎస్టీ సంస్కరణలో యువత జీవితాల్లో వెలుగులు నింపే విధంగా తీసుకొచ్చిన ఈ మార్పుని ప్రతి ఒక్కరూ తెలుసుకునే విధంగా అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్, జిఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ మరియు అధికారులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.




# ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం వాయిదా

**విశాఖ ఎడ్యుకేషన్, అక్టోబర్ 8, మేజర్‌న్యూష్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం 91,92వ సంయుక్త స్నాతకోత్సవం వాయిదా పడినట్లు రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు తెలిపారు. ఈనెల 15వ తేదీ, బుధవారం జరగాల్సిన ఈ స్నాతకోత్సవం తాత్కాలికంగా వాయిదా వేశామని, మరల ఎప్పుడు నిర్వహించేది త్వరలో వెల్లడిస్తామని ఒక ప్రకటనలో తెలిపారు.

# వసతి గృహాల్లో, పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించకుండా జాగ్రత్తలు

**– ప్రత్యేక అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** ఇటీవల కురుపాం గురుకుల పాఠశాల వసతి గృహంలో జరిగిన ఘటనను దృష్టిలో పెట్టుకొని అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వసతి గృహాల్లో, పాఠశాలల్లో పారిశుద్ధ్యం లోపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. ఆయా మండల, జోనల్ ప్రత్యేకాధికారులు వసతి గృహాలను, పాఠశాలలను సందర్శించాలని, అక్కడి పరిస్థితులను పరిశీలించి నివేదించాలని ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం సంబంధిత అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ పలు అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. తాగునీటి పైప్ లైన్లు లీకులను సరిచేయాలని, మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకుల నుంచి అనుసంధానమయ్యే పైపులను పరిశీలించాలని, ఎక్కడైనా లోపాలుంటే సరిచేయాలన్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. మలేరియా, డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అందరినీ అప్రమత్తం చేయాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖల పరిధిలోని వసతి గృహాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. ఐటీఐ, పాలిటెక్నిక్, గురుకులాలు, కేజీబీవీల్లోని తాజా పరిస్థితులను పరిశీలించి నివేదించాలని ఆయా ప్రత్యేకాధికారులను కలెక్టర్ ఆదేశించారు.



# ఘనంగా మెడికల్ & సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** ఈరోజు ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వారి ఆఫీసు వద్ద కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న అఫీషియల్ కాలనీలో పతాకావిష్కరణ జిల్లా కార్యదర్శి డి స్రవంత్ ఆవిష్కరించారు సహాయ కార్యదర్శి వర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశంలోనే మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి యూనియన్ ఉందని ఆ యూనియన్ 1945 లో రాజమండ్రిలో మొదలైందని క్రమేణ భారతదేశ మొత్తం సంచరించుకున్నదని అయితే 1968లో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ గా గుర్తింపు పొందినదని అక్కడ నుంచి దినదిన ప్రవర్ధమానంగా భారతదేశ మొత్తం 1,20,000 మంది సభ్యత్వం కలిగిన పెద్ద యూనియన్ గా ఆయుర్భవించినదని అంతేకాకుండా ఏ యూనియన్ ప్రత్యేకత యాజమాన్యాలు వేల సంఖ్యలో ఉన్నప్పటికీ యూనియన్ మాత్రం ఒక్కటిగా ఉందని కార్మికులందరూ ఒకే యూనియన్ లో ఉన్నారని ఇది ప్రపంచంలో అరుదైన సంఘటనని తెలియజేశారు ఈ కార్యక్రమానికి కోశాధికారి రామారావు మెడికల్ రిప్రజెంటేటివ్స్ తో పాటు సేల్స్ రిప్రజెంటేటివ్స్ కూడా హాజరయ్యారని తెలియజేశారు

# ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జీఎస్టీ సంస్కరణలపై అవగాహన

**– జీఎస్ డబ్ల్యూఎస్ రివ్యూ మీటింగులో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** జీఎస్టీ 2.0 సంస్కరణల ద్వారా ప్రజలకు చేకూరుతున్నలబ్ధి, ఇతర ప్రయోజనాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేస్తూ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. సచివాలయాల పరిధిలోని ఛాంపియన్ల సహకారంతో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ పై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలన్నారు. డీఆర్డీఏ, యూసీడీలోని మహిళల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గతానికి ఇప్పటికీ ధరల్లో వచ్చిన వ్యత్యాసాలను విడమరిచి చెప్పాలన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, పీఎం సూర్యఘర్, పీ–4 మ్యాపింగ్.. మార్గదర్శుల రిజిస్ట్రేషన్ స్టేటస్, రైస్ కార్డుల పంపిణీ, తల్లికి వందనం, వర్క్ ఫ్రం హోమ్ డ్యాష్ బోర్డు నిర్వహణ, ఆధార్ సీడింగ్, ఇ–కేవైసీ, ఏపీ సేవా పోర్టల్ లో పెండింగ్ దరఖాస్తులు,సచివాలయాల సిబ్బంది పనితీరు తదితర అంశాలపై బుధవారం సాయంత్రం కలెక్టర్ వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

**– సచివాలయ సిబ్బంది సేవలను సమృద్ధిగా వినియోగించుకోవాలి**

జిల్లాలోని సచివాలయ సిబ్బంది సేవలను సమృద్ధిగా వినియోగించుకోవాలని ఆయా జోనల్ కమిషనర్లకు, ఎంపీడీఓలకు కలెక్టర్ చెప్పారు. ఎవరైనా మాట వినని పక్షంలో తనకి నివేదించాలని సూచించారు. పీ–4లో భాగంగా మార్గదర్శులను బంగారు కుటుంబాలకు అనుసంధానం చేసి కార్యాచరణ మొదలు పెట్టాలని సూచించారు. ఎన్.ఆర్.ఐ.ల సహాయాన్ని కూడా తీసుకోవచ్చని చెప్పారు. వర్క్ ఫ్రం హోమ్ వివరాలను అప్డేట్ చేయాలన్నారు. ఆధార్ సీడింగ్, ఈ–కేవైసీ ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. ఫలితాలు మెరుగుపడాలని నిర్దేశించారు. సచివాలయ సిబ్బంది పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని జడ్సీలను, ఎంపీడీవోలను ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని, సమయపాలన పాటించని సిబ్బందికి నోటీసులు ఇవ్వాలని, చర్యలు తీసుకోవాలని చెప్పారు.

# రాష్ట్రంలో ఐదు యూనివర్సిటీలకు వైస్ - ఛాన్సలర్స్ నియామకం

రాష్ట్రంలోని ఐదు విశ్వవిద్యాలయాలకు ఉప కులపతులను నియమిస్తూ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య నాగార్జున వర్సిటీ వీసీగా – వెంకట సత్యనారాయణ రాజు సమంతపుడి, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వీసీగా – తాతా నర్సింగరావు, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్, ఫైన్ ఆర్ట్స్ వర్సిటీ వీసీగా – బి.జయరామిరెడ్డి, జేఎన్టీయూ (విజయనగరం) వీసీగా –వి.వెంకటసుబ్బారావు, యోగి వేమన విశ్వవిద్యాలయం (కడప) వీసీగా – రాజశేఖర్ బెల్లంకొండ నియమితులయ్యారు.

# ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలిచేందుకు పోటీపడి పని చేయాలి

**– క్రమశిక్షణతో వృత్తిని ప్రేమిస్తూ పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి..**

**– మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులతో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, అక్టోబర్ 8, మేజంన్యూస్:** ఆదర్శ ఉపాధ్యాయులుగా నిలిచేందుకు.. విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు పోటీ పడి పని చేయాలని ఇటీవల మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయ అభ్యర్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అన్నారు. కలకాలం విద్యార్థులు మిమ్మల్ని గుర్తుంచుకునేలా వినూత్న రీతిలో పాఠాలు బోధించాలని, విద్యాబుద్ధులు నేర్పించాలని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ అలవర్చుకొని, మంచి సమయపాలన పాటించి, వృత్తిని ప్రేమిస్తేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని, ఆ దిశగా అందరూ బాధ్యతాయుతమైన పాత్ర పోషించాలని సూచించారు. ఇటీవల మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులకు మధురవాడ ఐటీ హిల్స్ లోని శ్రీకళాశ విద్యా సంస్థలో వారం రోజుల పాటు ఏర్పాటు చేసిన ఇండక్షన్ ట్రైనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. పలు విషయాలను ఉపదేశించారు. ఎంతో కష్టపడి ప్రభుత్వ కొలువు సాధించటం అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో మంచి ఉపాధ్యాయులుగా ఉండేందుకు కష్టపడి పని చేయాలని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ హితవు పలికారు. శిక్షణా కాలంలో ప్రతి అంశాన్నీ క్షుణ్ణంగా ఆకలింపు చేసుకోవాలన్నారు. ఆధునిక బోధనా పద్ధతుల గురించి తెలుసుకొని ఆచరణలో పెట్టాలని సూచించారు. వినూత్న రీతిలో బోధిస్తూ విద్యార్థుల మనస్సుల్లో చెరిగిపోని ముద్ర వేసుకోవాలని చెప్పారు. క్రమశిక్షణ, మంచి ప్రవర్తన, నడవడిక ద్వారా విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అంకితభావంతో పని చేయాలని, వృత్తిలో విజయవంతంగా రాణించాలని సూచించారు. సిలబస్, టైం టేబుల్ ప్రకారం పాఠం చెప్పాం అని కాకుండా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో బోధన సాగాలని, పిల్లల్ని, వృత్తిని ప్రేమించాలని సూచించారు. బడికి రావాలనే కుతూహలాన్ని విద్యార్థుల్లో కల్పించాలని హితవు పలికారు. మీ జీవితంలో బాగా పాఠం చెప్పిన గురువులను ఇప్పటికీ ఎలా గుర్తుంచుకుంటారో అదే మాదిరిగా మిమ్మల్ని మీ విద్యార్థులు కూడా గుర్తుంచుకునేలా వ్యవహరించాలని సూచించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ ధ్యేయం..

## - ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** బాపూజీ కళామందిర్ లో మెప్మా ఆధ్వర్యంలో ఘనంగా జాబ్ మేళా నిర్వహించారు. జిల్లాలోని యువత ఉద్యోగార్థులు ఈ మేళాకు హాజరయ్యారు. వివిధ కంపెనీలు, పరిశ్రమలు తమ ఉద్యోగ అవకాశాలను ప్రకటించి, అర్హులైన వారిని నేరుగా ఇంటర్వ్యూ చేసి ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, “జాబ్ మేళా అనేది నిరుద్యోగులకు ఒక మంచి వేదిక అని.. తమ కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించడానికి కేవలం మాటల్లోనే కాకుండా, కార్యరూపంలో అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందనీ స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలా తూతూ మంత్రంగా కార్యక్రమాలు కాకుండా ఒక నిర్దిష్ట ప్రణాళికలతో, సమగ్ర వ్యూహంతో ఈ మేళాలను నిర్వహిస్తున్నాం” అని తెలిపారు. ఈ జాబ్ మేళ రూపకల్పనలో ప్రభుత్వం ప్రాంతానికి అనుగుణంగా పరిశ్రమల అవసరాలు, యువత ఆసక్తి ఉన్న రంగాలు, ప్రత్యేక నైపుణ్య శిక్షణ కు ప్రాధాన్యమిస్తూ, ఎంపికైన ప్రతి అభ్యర్థికి ఆఫర్ లెటర్ ను తక్షణమే అందజేస్తుందని చెప్పారు. మేళాలో పాల్గొన్న కంపెనీలలో హాస్పిటాలిటీ, ఐటీ, మాన్యుఫాక్చరింగ్, రిటైల్, హెల్త్‌కేర్ వంటి రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు ఉన్నాయి. అనేక మంది యువతులు ఈ మేళాతో తమ కెరీర్ ప్రారంభానికి తొలి అడుగు వేశారు. మెప్మా ఆధ్వర్యంలో ఇలాంటి జాబ్ మేళాలను ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం లక్ష్యంగా ఉంచామని.. మేళాతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్ స్టాల్స్, కెరీర్ కౌన్సెలింగ్ సెషన్స్, సాఫ్ట్ స్కిల్ ట్రైనింగ్ క్యాంప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి. బాపూజీ కళామందిర్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమం యువతలో ఉత్తేజాన్ని, ఆశలు నింపగా, ఎంపికైన అభ్యర్థులు ఆనందంతో తమ ఆఫర్ లెటర్స్ ను స్వీకరించారు. ఇలాంటి బృహత్తర కార్యక్రమాన్ని రూపొందించి ఉపాధిని చేరువ చేసిన కూటమి సర్కారుకు, ఎమ్మెల్యే గొండు శంకర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జీఎస్టీ 2.0 అవగాహన సరే.. అమలు ఎక్కడ..?

**- సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పేరిట ప్రచారం హెూరు - ప్రజలకు ఆ ఫలాలు అందుతున్నాయా?**
**- సూపర్ జిఎస్టి ఫలితాలు వ్యాపారులకేనా?.. - సూపర్ మార్కెట్లలో పాత రేట్లకే వస్తువులు అమ్మకాలు.. - తగ్గిన రేట్లను ప్రదర్శించని వైనం...- జిఎస్టి 2.0 అమలుపై పర్యవేక్షణ లేని అధికారులు**



**నరసన్నపేట, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పేరిట ఇంటింటికి జీఎస్టీ ఫలాలు అందాలన్న సీఎం ఆదేశాలతో ప్రభుత్వ అధికారులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు, ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. జిఎస్టి 2.0 పేరిట ప్రచారం సరే- ఫలితం ఎక్కడ, ప్రజలకు ఆ ఫలితాలు అందుతున్నాయా? ఇది అర్థం కాని ప్రశ్న? సామాన్యులకు ఆ ఫలితాలు అందడం లేదనేది వాస్తవం.అడ్డగోలుగా వ్యాపారులు దోచుకుంటున్నారు. సూపర్ మార్కెట్లలో మరీ దారుణం, తగ్గిన ధరలు కానరాని వైనం.నిత్యావసరాలపై తగ్గించని వ్యాపారులు, పాత రేట్లకే అమ్మకాలు పన్ను లాభం వ్యాపారులకు,నష్టం ప్రజలకు, దోపిడీకి గురౌతున్న సామాన్యులు సూపర్ మార్కెట్లపై అధికారుల పర్యవేక్షణ శూన్యం. వ్యాపారులతో కుమ్మక్కైయ్యారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికి తీసుకెళ్లేలా సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. రాష్ట్రమంతటా జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం చేసేలా ప్రణాళిక రూపొందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో సెప్టెంబర్ 30 నుండి అక్టోబర్ 19వ తేదీ వరకు వేర్వేరు విధాలుగా ప్రజల్లోకి వెళ్లేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. పన్నుల భారం తగ్గినందుకు జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు నిర్వహించాలన్నారు. ఆ మేరకు అధికారులు 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్ నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జీఎస్టీల తగ్గింపు వల్ల ధరల్లో ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ఆదేశించారు. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పేరుతో ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు అవగాహన కల్పించాలన్న ప్రభుత్వ నిర్ణయం అభినందనీయం. కానీ ఆచరణలో ప్రభుత్వ సంకల్పానికి విరుద్ధంగా వ్యాపారులు వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలు పట్టించుకోకుండా వ్యాపారాలు చేస్తున్నారు. ధరలు తగ్గించకుండా దండిగా దోచుకుంటున్నారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువుల అమ్మకాలలో వ్యాపారుల తీరుపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. జిఎస్టి ఫలితాలు ప్రజలకు అందకుండా అడ్డంగా దోచుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. పన్ను భారం తగ్గినా ఆ ఫలితాన్ని వ్యాపారులో మాత్రమే మెక్కేస్తున్నారు. ఫలితంగా ప్రజలకు పన్నుపోటు తప్పడం లేదు. పాత పద్ధతిలోనే అమ్మకాలు చేస్తూ దండిగా వెనకేసుకుంటున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తుంటే సిస్టం అప్ డేట్ కాలేదంటూ పాత రెట్లకే బిల్లింగ్ చేస్తున్నారు. సిస్టం అప్డేట్ చేయాల్సిన వ్యాపారులు ప్రజలకు మభ్య పెట్లే మాటలు చెప్పే వ్యాపారాలను చేస్తున్నారు. కొన్ని సూపర్ మార్కెట్ల తీరు మరోలా ఉంది. సరుకుల కొనుగోలు అనంతరం బిల్లులు కూడా ఇవ్వడం లేదు. అధికారులపై ఆరోపణల వెల్లువ: సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్ పై విద్యార్థుతోర్యాలీలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న అధికార యంత్రాంగం షాపు నిర్వాహకుల విషయంలో ఎందుకు చూసి చూడనట్టు వ్యవహరిస్తుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఒక్క షాప్ పై కూడా అధికారులు రైడ్ చేసిన పరిస్థితి లేదు. ప్రభుత్వం చాలా క్లియర్ గా పాత ఎమ్మార్పీలు, జీఎస్టీ మార్పు తర్వాత ఎమ్మార్పీలతో నిత్యవసర వస్తువుల అమ్మకాలపై లేబుళ్ల వేయాలని ఆదేశించినప్పటికీ ఏ షాపులో కూడా అటువంటి లేబుల్స్ కనిపించడం లేదు. పాత ధరలకే అమ్మకాలను చేస్తున్నారు. అంతేకాదు ఎమ్మార్పీ ధరలతో కూడిన వివరాలను షాపు బయట ఏర్పాటు చేయాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ సూపర్ మార్కెట్లు, వ్యాపారులు అవేవీ పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయి. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం సూపర్ మార్కెట్లు, పెద్ద కిరాణా షాపులపై అమితమైన ప్రేమ చూపిస్తున్నారు.దీనంతటికీ వ్యాపారులతో అధికారుల లోపాయాకారి ఒప్పందమే కారణమని నెలవారీ మాముళ్లను అందుతున్నాయి అనేది ప్రజల ఆరోపణలు.ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వ సంకల్పానికి తూట్లు పొడుస్తున్న సూపర్ మార్కెట్లతో పాటు కిరాణా షాపుల పైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా నియోజకవర్గ తెలుగు మహిళా విభాగం ప్రమాణ స్వీకారం

**- మహిళలకు ప్రాముఖ్యత ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదే : ఎమ్మెల్యే పల్లా.**



**గాజువాక, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** గాజువాక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నుకున్న మహిళ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక శాసనసభ్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ చరిత్రలో మహిళలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా తగిన ప్రాముఖ్యత ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని అన్నారు. నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన వాటా హక్కును కల్పిస్తే, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డ్వాక్రా మహిళా సంఘాలను ఏర్పాటు చేసి ప్రపంచంలోనే మహిళలకు తగిన గుర్తింపు కల్పించారని అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళ అభ్యున్నతికి పనిచేస్తుందని అన్నారు. మహిళలకు గౌరవించి స్త్రీ శక్తి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. నిత్యవసర వస్తువుల ధరలపై జిఎస్టి అదుపు చేసి మహిళలకు కేంద్రం ఆర్థికంగా ఆదుకున్నారని అన్నారు. నూతనంగా ఎన్నుకున్న కమిటీని పల్లా శ్రీనివాసరావు అభినందించారు.కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొల్లవిల్లి కనక భవాని, ప్రధాన కార్యదర్శి కనితి సన్యాసమ్మ, ఉపాధ్యక్షులు కోరుకొండ పద్మ, గొంతుకోరు సత్యవతి, రెడ్డి మంగ, ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవి, అధికార ప్రతినిధి నమ్మి పుష్పలత, కార్యదర్శి సంజీవి , నియోజకవర్గ పరిధి వార్డుల అధ్యక్షులు,కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీఎస్టీ 2.0 పై ఇంటింటా అవగాహన



**సారవకోట, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ఆదేశాలు మేరకు మండల పరిధిలో గుమ్మపాడు, భద్రి, గోపాలపురం, ఆగదల, బుడితి, అలుదు తదితర గ్రామాల్లో ఉదయం 7-00 గంటల నుండి కేంద్ర ప్రభుత్వం కుదించిన జీఎస్టీపై ప్రజలకు ఇంటింటికి వెళ్లి సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కిరాణా, నిత్యావసర, సరకుల కొనుగోలుపై, ట్రాక్టర్లు, వ్యవసాయ పనిముట్లు, స్పిన్కలర్స్, టూ వీలర్స్, కార్స్, ఏసి తదితర ఎలక్ట్రానిక్స్ వస్తువులు,తగ్గించిన మరియు హెల్త్ ఇన్సూరెన్సు జీరో జీఎస్టీ ధరలపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాల్సిన అవసరంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళటమే కాకుండా కార్నర్ మీటింగ్స్ ద్వారా అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు సారవకోట మండల టీడీపీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ. ఈ కార్యక్రమంలో కో-క్లస్టర్ ఇంచార్జి కత్తిరి నాగమణి, యూనిట్ ఇంచార్జి చల్ల ఆనంద్, యూనిట్ కో ఇంచార్జి బలగ భాస్కర్ టీడీపీ నాయకులు పేడాడ ఉత్తర,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బోరుభద్రలో పారిశుధ్య పనులు



**సంతబొమ్మాళి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** మండంలో బోరుభద్ర లో పారిశుధ్య పనులు ను టెక్కలి డిఎల్ పిఓ ఐ వి రమణ బుధవారం పరిశీలించారు. ఆదివారం బోరుభద్రలో సందర్శించిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. దింతో బుధవారం న గ్రామంలో కాలువలో చెత్త చెదారం తొలిగించే పనులు చేపట్టారు. పనులు పరిశీలించిన డి ఎల్ పి ఓ గ్రామంలో ప్రజలు పరిశుభ్రత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు.

## చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమం విజయవంతం చేయండి

**- జడ్పీటీసీ పాల వసంత రెడ్డి**



**సంతబొమ్మాళి, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి భీమ బోయనపాలెం లో మెడికల్ కళాశాల ప్రవేటీకారణకు వ్యతిరేకంగా వైస్సార్సీపీ జాతీయ అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నిర్వహించే కార్యక్రమానికి టెక్కలి నియోజకవర్గంలో జడ్పీటీసీలు ఎంపీపీలు,ఎంపిటీసీ లు సర్పంచ్ లు,వార్డ్ మెంబర్లు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని సంతబొమ్మాళి మండల జడ్పీటీసీ పాల వసంతరెడ్డి కోరారు.

## ప్రజాభిప్రాయ సేకరణ తాత్కాలింగా నిలిపివేత



**పెదగంట్యాడ, అక్టోబర్ 8, మేజర్‌న్యూస్:** పెదగంట్యాడ నిర్వాసిత ప్రాంతాల ముఖ్య నాయకులతో అధికారులు చర్చలు జరిపి త్వరలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ , పెదగంట్యాడ ఎమ్మార్వో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం పత్రికా ప్రకటన ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ తేదీని మరో 15 రోజుల తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. అధికారులతో చర్చలు జరిపిన వారిలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, వైఎస్ఆర్సిపి గాజువాక నియోజకవర్గం ఇన్చార్జి తిప్పల దేవన్ రెడ్డి, నిర్వాసిత నాయకులు పులి వెంకట రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.